తెలంగాణ
# తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం

శనివారం నవంబర్ 29 2025 | సంపుటి :03 | సంచిక :149 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6


Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
96428 44456 | 97050 43131

# మన సుదర్శన చక్రం..

## శత్రువులను నాశనం చేస్తుంది: ఉడుపిలో ప్రధాని మోదీ





- నయా భారత్ ఎలాంటి బెదిరింపులకు తలొగ్గదని, పౌరుల రక్షణ కోసం ఎంత దూరమైనా వెళ్తుందని ప్రధాని మోదీ అన్నారు.
- కర్ణాటకలోని ఉడుపిలో ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠాన్ని సందర్శించి, లక్ష కంఠ భగవద్గీత పఠనంలో పాల్గొన్నారు.
- శ్రీకృష్ణుడి బోధనలు ప్రతి యుగానికి సంబంధించినవని, అవి జాతీయ విధానాన్ని నిర్దేశిస్తాయని తెలిపారు.
- 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్', 'సర్వజన్ హితయ' నినాదాలు గీత నుంచి స్ఫూర్తి పొందినవే.
- మహిళల రక్షణపై కృష్ణుడి సందేశమే రిజర్వేషన్ల చట్టానికి మార్గనిర్దేశనం.
- శాంతి కోసం అవసరమైతే దురాగతాలకు పాల్పడే వారిని అణచివేయాలని గీత బోధిస్తుంది.

నయా భారత్ ఎలాంటి బెదిరింపులకు తలొగ్గదని, పౌరుల రక్షణ కోసం ఎంత దూరమైనా వెళ్తుందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. కర్ణాటక పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ.. శుక్రవారం ఉడుపిలోని ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా లక్ష కంఠ భగవద్గీత పఠనంలో పాల్గొని గీతా పారాయణం చేశారు. అనంతరం భక్తులు, గాయకులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.

"గీతలో శ్రీకృష్ణుడి బోధనలు ప్రతి యుగానికి సంబంధించినవి. మన జాతీయ విధానాన్ని అవి నిర్దేశిస్తాయి. ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలని కృష్ణుడు బోధించాడు. 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్', 'సర్వజన్ హితయ' అనే నినాదాలు గీత నుంచి స్ఫూర్తి పొందినవే. మహిళల రక్షణపై శ్రీ కృష్ణుడి సందేశమే.. రిజర్వేషన్ల చట్టానికి మార్గనిర్దేశనం. శాంతి, సత్యాన్ని సాధించడం కోసం అవసరమైతే దురాగతాలకు పాల్పడే వారిని అణచివేయాలని గీత మనకు బోధిస్తుంది" అని మోదీ తెలిపారు.

**భారత్ వైపు అగ్రదేశాల చూపు**

"గతంలో ఉగ్రదాడులు జరిగినప్పుడు అప్పటి ప్రభుత్వాలు ఏమీ చేయకుండా చూస్తుండిపోయాయి. కానీ, నయా భారత్ అలా కాదు. ఎవరి ముందు తలవంచదు. దేశ రక్షణ విషయంలో ఎన్నటికీ వెనుకడుగు వేయదు. ఆపరేషన్ సిందూర్‌లో మన సంకల్పాన్ని ప్రపంచం చూసింది. పేజి 2లో

## ఢిల్లీ పేలుడు ఉగ్ర కుట్ర సీన్ రీక్రియేషన్..

### అల్-ఫలాకు డాక్టర్ షాహిన్



మిగతా 2లో

## 'బంగారం ధరలు నిర్ణయించే స్థాయికి భారత్'



దిల్లీ: ప్రపంచంలో అత్యధికంగా బంగారం దిగుమతి చేసుకునే దేశాల్లో భారత్ ఒకటి. పెద్ద మొత్తంలో బంగారం మన దేశంలో ఉన్నా.. దీని ధర నిర్ణయించే అధికారం మాత్రం లేదు. భవిష్యత్తులో మాత్రం ప్రపంచ గోల్డ్ మార్కెట్‌లో ధరలు నిర్ణయించే దేశంగా భారత్ ఎదగనుందని,

పేజి 2లో

## అమరావతి రెండోదశ భూ సమీకరణకు ఏపీ కేబినెట్ ఆమోదం



విజయవాడ: అమరావతి పరిధిలో రెండో దశ భూసమీకరణకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏడు గ్రామాల పరిధిలో మరో 16,666.57 ఎకరాల భూసమీకరణకు సీఆర్డీఏకు అనుమతించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. వైకుంఠపురం, పెదమద్దూరు, ఎంద్రాయి, కర్లపూడి, వడ్లమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమి గ్రామాల పరిధిలో సీఆర్డీఏ భూసమీకరణ చేపట్టనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన దాదాపు 3 గంటల పాటు మంత్రి వర్గ సమావేశం జరిగింది.

## అమరావతి పునర్నిర్మాణం సంతోషదాయకం



- అమరావతి నిర్మాణం అంటే ఒక యజ్ఞం
- రాజధాని నిర్మించిడం మూమూలు విషయం కాదు
- రాజద్యానిలో బ్యాంకులన్నీ ఒకేచోటకు రావడం సంతోషం
- రైతులకు అండగా కార్యకలాపాలు సాగాలని ఆర్థికమంత్రి ఆకాంక్ష
- అమరావతిలో పుల బ్యాంకులకు నిర్మలాసీతారామన్ శంకుస్థాపన

పేజి 2లో

## రైతుల త్యాగం.. అమరావతి

- వైసిపి విధ్వంసక ధోరణితో రైతుల మృతి
- విశాఖ ప్యాలెస్ కట్టుకుని ఊరేగాలనుకున్న జగన్
- మూడు రాజధానుల డ్రామాతో ఒక్క ఇటుకా పేర్చలేదు
- కార్యక్రమంలో మంత్రి లోకేశ్ విమర్శలు

పేజి 2లో



# పంచాయితీ ఎన్నికలపై సీఎం ఫోకస్

## డిసెంబరు 1 నుంచి సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాల పర్యటన

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన: డిసెంబర్ 1 నుంచి 9 వరకు.
- పర్యటన ఉద్దేశం: అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా.
- పరిమితి: పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ కారణంగా పర్యటన పట్టణ ప్రాంతాలకే పరిమితం.

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్ ఒకటో తేదీ నుంచి 9 వరకు జిల్లాల్లో పర్యటించనున్నారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సీఎం ఈ పర్యటనలు చేయనున్నారు. పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలవడంతో సీఎం పర్యటన పట్టణ ప్రాంతాలకే పరిమితం అవుతుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. డిసెంబర్ ఒకటో తేదీన మహబూబ్ నగర్ జిల్లా మక్తల్, 2న ఖమ్మం జిల్లా కొత్తగూడెం, 3న కరీంనగర్ జిల్లా హుస్నాబాద్‌లో సీఎం పర్యటిస్తారని తెలిపారు. డిసెంబర్ 9లోపు ఏడు రోజులపాటు సీఎం జిల్లాల పర్యటన ఉండే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. మరో నాలుగు రోజులు ఆదిలాబాద్, నర్సంపేట, దేవరకొండ, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో సీఎం పర్యటించే అవకాశముందని తెలుస్తోంది.



**నిర్ణీత పర్యటనలు (తొలి 3 రోజులు):**

- డిసెంబర్ 1: మహబూబ్ నగర్ జిల్లా మక్తల్.
- డిసెంబర్ 2: ఖమ్మం జిల్లా కొత్తగూడెం.
- డిసెంబర్ 3: కరీంనగర్ జిల్లా హుస్నాబాద్.

# విద్యార్థులకు కల్తీ ఆహారం..

## ఎంత మందిని జైలుకు పంపారు?: హరీశ్‌రావు

- విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకే అన్న బెదిరింపులు ఏమయ్యాయి?
- రెండేళ్లుగా తన వద్దే ఉన్న విద్యాశాఖపై ముఖ్యమంత్రి ఎన్నిసార్లు సమీక్షలు చేశారు?
- విద్యార్థులకు కల్తీ ఆహారం పెడుతున్న ఎంత మందిని జైలుకు పంపారు?





హైదరాబాద్: అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లు అని చెప్పే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ముందు ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు పురుగులు లేని అన్నం పెట్టాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. విద్యాశాఖపై ఇక నుంచి తానే సమీక్షలు చేస్తానని, విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకే అన్న బెదిరింపులేమయ్యాయని ప్రశ్నించారు. పేజి 2లో

## హెచ్ఎండీఏ వేలం.. కోకాపేటలో ఎకరం రూ.151.25 కోట్లు



హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలం కోకాపేటలో భూములు.. కో అంటే కోట్లు పలుకుతున్నాయి.

## వేధింపులు తాళలేక.. భర్తను అంతమొందించిన భార్య



ఘట్‌కేసర్ (హైదరాబాద్): రోజూ మద్యం తాగి వచ్చి వేధిస్తున్న భర్తను.. భార్య అంతమొందించింది. కుమారుడు, మరొకరితో కలిసి మెడకు టవల్ బిగించి హత్య చేసిన ఘటన మేడిపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోడుప్పల్ దేవేందర్‌నగర్‌కు చెందిన బందారు అంజయ్య (55) ప్రైవేటు పాఠశాల బస్సు డ్రైవర్.

## బీసీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం

42శాతం రిజర్వేషన్ల పేరుతో మోసం
కామారెడ్డి డిక్లరేషన్ తుంగలో తొక్కిన అధికార పార్టీ
బీజేపీ ఎంపి ఈటల రాజేందర్ విమర్శ



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం నవంబర్ 29 2025

# సంపాదకీయం

## బంధమా బతుకా దాంపత్యంలో ఏది ముఖ్యం

ప్రయాగ్‌రాజ్ (అలహాబాద్) హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఒక తీర్పు హిందూ మహిళలకు భారత రాజ్యాంగ నీతి పూర్తిగా వర్తించే స్థితి ఇంకా ఏర్పడలేదని చాటుతున్నది. వివాహబంధంలో ఉండగా భర్త నుంచి విడిపోయి వేరొక పురుషునితో సహజీవనం చేస్తున్న మహిళకు ఆ మాజీ భర్త నుంచి, అతడి తరపు పోలీసు జోక్యం నుంచి రక్షణ కల్పించడానికి తిరస్కరిస్తూ నవంబర్ 15న ప్రయాగ్‌రాజ్ హైకోర్టు తీర్పు చెప్పింది. పురుషాధిక్య ఆధిపత్య భావజాల స్ఫూర్తితో రూపొందిన 1955 నాటి హిందూ వివాహ చట్టాన్ని ఉల్లంఘించడం సాధ్యం కాదని ఈ తీర్పు అర్థం. భర్తల దుర్మార్గం నుంచి రక్షణ కోసం, వైవాహిక 'జైలు' నుంచి తప్పించుకొని పారిపోయేవారిని మెడపట్టుకొని తిరిగి ఆ జైలుకే పంపించడం మానవీయమా?

"వర్గానికి వర్గానికి మధ్య, స్త్రీ పురుషుల మధ్య (జెండర్ల మధ్య) అసమానత హిందూ సమాజం ఆత్మ. దానిని విడిచిపెట్టి ఆర్థిక సమస్యలకు సంబంధించిన చట్టాలు చేసుకొంటూపోవడం రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమే. పేడకుప్ప పైన మేడ కట్టడమే," అని అంబేద్కర్ తన హిందూ కోడ్ బిల్లును పార్లమెంట్ తిరస్కరించినప్పుడు మంత్రి పదవి నుంచి తప్పుకొంటూ సమర్పించిన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. మహిళను విముక్తం చేయడమన్న తన లక్ష్యం నెరవేరనందుకు నిరసనగానే అంబేద్కర్ రాజీనామా చేశారు.

సంప్రదాయ హిందూ సమాజంలో మహిళది రెండవ స్థాయి పౌరసత్వమే. దాని నిర్మాణం ప్రకారం ఆమె బతుకు ఆశయం పురుషుడి అడుగులకు మడుగులొత్తడమే. మన దేశాన్ని ఇప్పుడు పరిపాలిస్తున్న శక్తుల గురువైన ఆరెస్సెస్ సంస్థ అధినేత మోహన్ భగవత్ చెప్పిన ధర్మ సూత్రమూ ఇదే. భర్తకు సేవ చేయడమే భార్య పని అని 2013 జనవరిలో ఆయన స్పష్టంగా చెప్పారు. పురుషునితో ఆమెకు గల సామాజిక ఒప్పందం ప్రకారం ఆమె ఇంటి పనులకి పరిమితం కావాలి. పురుషుడు బయటి బాధ్యతలు చూసుకుంటూ ఉండాలి. ఇలా ఇంటి ఇంతిగా ఆమె అతడిని సంతృప్తిపరచడంలో విఫలమైన వెంటనే ఆమె పోషణ బాధ్యత నుంచి అతడు తప్పుకోవచ్చని, అక్కడితో భార్య భర్తల మధ్య సామాజిక కాంట్రాక్టు ముగిసిపోతుందని భగవత్ అభిప్రాయపడ్డారు. ఆడవారిపై లైంగిక అత్యాచారాలు దేశంలోని గ్రామీణ ప్రాంతాలలో అరుదుగాను, పట్టణ ప్రాంతాలలో తరచుగానూ సంభవిస్తున్నాయని ఆయన అంతకు ముందు అన్నారు. అంటే సంప్రదాయ సమాజం గట్టిగా వేళ్నూనుకుని ఉన్న గ్రామాల్లోనే మహిళ సురక్షితంగా బతుకుతున్నదని, ఆధునిక పురోగామి పట్టణ సమాజంలోనే ఆమెకు భద్రత కరువైందని ఆయన నొక్కి వక్కాణించారన్నమాట. పురాతన హిందూ సమాజం ఈ విలువలనే ఇప్పటికీ పాటిస్తున్నది. హిందూ వివాహచట్టంలోని 9వ సెక్షన్ ఈ పునాదుల పైనే నిర్మితమైంది.

భార్య, భర్త విడిపోయిన తర్వాత ఒకరిపై ఒకరు దాంపత్య హక్కుల పునరుద్ధరణను కోరుతూ కోర్టుకు వెళ్లే అవకాశాన్ని హిందూ వివాహ చట్టంలోని 9వ సెక్షన్ ఉభయులకూ కల్పిస్తున్నది. ఆయా పరిస్థితులను పరిశీలించి కోర్టు ఆ హక్కును పునరుద్ధరించవచ్చునని పేర్కొంటున్నది. వైవాహిక అక్రమ వర్తనకు పాల్పడి భాగస్వామికి దూరంగా బతుకుతుంటే అటువంటి భార్య లేదా భర్తపై తనకుగల లైంగికత సహా సంపూర్ణ దాంపత్య హక్కును తిరిగి కల్పించాలని కోరుతూ జిల్లా కోర్టుకు వెళ్లే హక్కును 9వ సెక్షన్ కల్పిస్తున్నది. ఇది నిజానికి భార్యా భర్తా సమానులన్న అభిప్రాయం నుంచి ఉత్పన్నమైనది. కానీ వాస్తవంలో ఇప్పటికీ భర్తది పైచేయి, భార్యది కింది చేయిగానే ఉన్నది. భర్తతో బాటు అతడి తల్లి, తండ్రి, సోదరులు, ఆడపడుచులు కూడా ఆమెపై పెత్తనాన్ని, హింసాయుతమైన అణచివేతను అమలు చేస్తున్నారు. అందుచేత భార్య తనకు దూరమైన తన భర్తను తిరిగి తన దగ్గరకు చేర్చుకొనేలా దాంపత్య హక్కు పునరుద్ధరణను అర్థించడానికి, అదే పనిని భర్త స్థానంలోని వ్యక్తి చేయడానికి చాలా తేడా ఉంది.

రాజ్యాంగం హామీ ఇస్తున్న వ్యక్తిగత, జీవన స్వేచ్ఛలు తిరుగులేనివి కావని, విడాకులు తీసుకోనందున ఆమెపై తన మాజీ భర్తకు ఇంకా హక్కు ఉంటుందని అలహాబాద్ తీర్పు స్పష్టం చేసింది. మహిళ తాను కోరుకొన్నట్టు వేరొకరితో ఉండాలీ అనుకొంటే భర్త నుంచి విడాకులు తీసుకోవాలని ఆ మహిళకు దిక్కు చూపింది. హిందూ వివాహ చట్టం 9వ సెక్షన్ మహిళకు శాపం వంటిదని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎ.చౌదరి 1983 జూలైలో చలన చిత్ర నటి సరిత, వెంకటసుబ్బయ్య కేసులో తీర్పు ఇచ్చారు. ఈ సెక్షన్‌ను రద్దు చేస్తూ, ఇది జంటల వ్యక్తిగత గోప్యత హక్కును కాలరాస్తున్నదని, వివాహ బంధాన్ని కాపాడే నెపంతో పౌరుల ప్రాథమిక హక్కులను హరిస్తున్నదని జస్టిస్ చౌదరి తన తీర్పులో స్పష్టం చేశారు. అయితే జస్టిస్ చౌదరి విప్లవాత్మక తీర్పును సుప్రీంకోర్టు ఆ తర్వాత రద్దు చేసింది. అప్పటి నుంచి వివిధ కోర్టులు వివాహిత మహిళలకు విషం వంటి ఈ 9వ సెక్షన్‌ను ఆమె చేత బలవంతంగా తాగిస్తున్నాయి.

పెళ్లి అనే వ్యవస్థను కాపాడాలని, భార్యాభర్తలు ఆ బంధానికి జీవిత కాలమంతా కట్టుబడి ఉండాలని 9వ సెక్షన్ కోరుతున్నది. కాని మహిళ అక్షరాస్యతలోనే కాదు విద్యాబుద్ధులు, ఆధునిక నిపుణతలలోనూ పురుషునితో సమానమైన స్థాయికి చేరుకొంటున్న వర్తమానంలో ఇష్టంలేని మగవానితో కలిసి కాపురం చేయవలసిన అగత్యాన్ని ఆమె ధైర్యంగా ఎదిరిస్తోంది. అసలు పెళ్లినే కాదని ఇష్టపూర్వక సహజీవనాన్ని సాగించే జంటల సంఖ్య పెరుగుతున్నది. చదువుకున్న, స్వతంత్ర వ్యక్తిత్వమూ చైతన్యమూ గల పలువురు స్త్రీలు సంప్రదాయ వివాహ వ్యవస్థను తృణీకరిస్తున్నారు. ఒంటరి జీవనాన్ని కోరుకొనే మహిళలు ఎక్కువవుతున్నారు. వివాహేతర సహజీవన బంధం అక్రమమైనది, న్యాయవిరుద్ధమైనది కాదని కూడా సుప్రీంకోర్టు నిర్ధారించింది.

# రైతుల త్యాగం.. అమరావతి

మొదటి పేజీ తరువాయి

దేవతల రాజధాని.. రైతుల త్యాగం.. అమరావతి అని మంత్రి నారా లోకేష్ అన్నారు. అమరావతిలో బ్యాంకుల కార్యాలయాల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం విధ్వంసం చేయాలని చూసిందని ఆరోపించారు. మూడు రాజధానులని చెప్పి ఒక్క ఇటుక కూడా వేయలేదని విమర్శించారు. ఒక్క వ్యక్తి నివాసానికి రూ.700 కోట్లు పెట్టి విశాఖలో ప్యాలెస్ కట్టారని ఎద్దేవా చేశారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా జై అమరావతి నినాదంతో ముందుకెళ్లామన్నారు. ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని అని ఆనాడు పోరాటం చేశామన్నారు. జై అమరావతి అన్నందుకు రైతులపై కేసులు పెట్టారు అని తెలిపారు. 1631 రోజులు అమరావతి ఉద్యమం నడిచింది. 270 మంది రైతులు ప్రాణాలు కోల్పోవడం చూశాం. సుమారుగా 3 వేల మంది రైతులపై ఆనాడు కేసులు పెట్టారు. రాజధాని కోసం స్వచ్ఛందంగా రైతులు భూములు ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో అమరావతి పనులు వేగంగా సాగుతున్నాయి. స్త్రీ శక్తి అంటే నాకు గుర్తొచ్చే మొదటి వ్యక్తి నిర్మలా సీతారామన్. ఆమె పార్లమెంటులో ప్రతిపక్ష సభ్యులకు సరైన సమాధానం చెబుతారు. వరుసగా 8 కేంద్ర బడ్జెట్‌లు ప్రవేశపెట్టారు. ఆమె జీవితం మనకు ఒక పాఠం అని లోకేశ్ అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ పనులు పునఃప్రారంభించి జెట్ స్పీడ్ లో నిర్మాణాలు జరుగుతున్నాయి. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సింప్లిసిటీకి హ్యాట్సాఫ్ మంగళగిరి చేనేత వస్త్రాలను ధరించి ప్రమోట్ చేసినందుకు ఆమెకు ధన్యవాదాలు. ఎపీ ఏ సాయం కోరినా ఆర్థిక మంత్రి సహకారం అందిస్తున్నారు. పోలవరం, అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వటంతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ ను కూడా ఆదుకున్నారు. భారత్ లో అతిపెద్ద డేటా సెంటర్ గూగుల్ విశాఖకు వస్తోంది. దీనికి అండగా ఆమె నిలిచారు. 15 బ్యాంకులు, బీమా కంపెనీలు రూ.1334 కోట్లతో తమ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నాయి. రాజధానిలోని నాన్షియల్ డిస్టిక్ట్ లోని బ్యాంక్ స్ట్రీట్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా లావాదేవీలకు
ఈ కార్యాలయాలు పనిచేస్తాయని చెప్పుకొచ్చారు.

# అమరావతి పునర్నిర్మాణం సంతోషదాయకం

మొదటి పేజీ తరువాయి



రాజధానిలో 25 బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు లోకేష్, నారాయణ హాజరయ్యారు. రాజధాని సీడ్ యాక్సెస్ రహదారి పక్కన సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద మొదటి బ్లాక్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మలా సాతీరామన్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి రీస్టార్ట్ చేయటం సంతోషం. దేశంలో ఒక కొత్త రాజధాని నగరం నిర్మించటం సామాన్యమైన విషయం కాదు. నిర్మాణ పనుల పునఃప్రారంభానికి ప్రధాని మోదీ కూడా సహకరిస్తున్నారు. అమరావతి నిర్మాణం అంటే ఒక యజ్ఞం లాంటింది. ఇంత పెద్ద నగరానికి ఆర్థికంగా భరోసా ఉండాలన్న నిర్ణయంతోనే ఇవాళ పీఎస్‌యూ సంస్థలు ప్రధాన కార్యాలయాలు వస్తున్నాయి. 5 ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా సంస్థలు ఇక్కడ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నాయి. ఫై÷నాన్షియల్ డిస్టిక్ట్ లో ఒకే చోట బ్యాంకుల ప్రధాన కార్యాలయాలు ఉండటం అభినందనీయం అని నిర్మల అన్నారు. రాజధాని నిర్మాణంలో రైతుల త్యాగాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదు. బ్యాంకులన్నీ రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవటం బాధ్యత. బ్యాంకులు కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాలు ఇవ్వడానికే పరిమితం కావొద్దు. దానిని మించి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని సూచించారు. 25 కోట్ల మందిని ఇప్పటి వరకూ దేశంలో దారిద్య్రరేఖ నుంచి బయటకు వచ్చారు. ధృతరగతి ఆస్పిరేషన్స్ కూడా పెద్ద ఎత్తున పెరుగుతున్నాయి. రైతులు దేశానికి పౌష్టికాహారం అందిస్తున్నారు. మహారాష్ట్ర నుంచి అరటి, తమిళనాడు నుంచి కొబ్బరి ఢిల్లీ , ముంబై లాంటి ప్రాంతాలకు రైళ్లలో తరలుతున్నాయి. అలాగే ఇతర పంటలకూ ఈ తరహా మార్కెటింగ్ సౌలభ్యాలు ఉంటే వారికి ఆర్థిక ప్రయోజనాలు అందుతాయన్నారు. రాయలసీమలో ఉన్న 9 జిల్లాల నుంచి ఉద్యాన ఉత్పత్తులు ఇతర రాష్ట్రాల మార్కెట్ లకు తరలించడానికి బ్యాంకులు సహకరించాలి. కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల రుణం ద్వారా ఇది సరిపోదు. ప్యాకింగ్, కోల్డ్ చెయిన్ లాంటి పరిశ్రమల్ని కూడా ప్రోత్సహించాలని గుర్తుంచుకోండి. భవిష్యత్ ఆలోచనలు, సమీకృత ఐడియాలను బ్యాంకులు కలిగి ఉండాలి. గతంలో మహిళల్ని బీమా ఏజెంటుగా మార్చేందుకు మహిళా సఖి పేరిట కార్యక్రమం ప్రారంభిస్తే అద్భుత ప్రయోజనాలు వచ్చాయి. ఎప్పుడు ఆంధ్రప్రదేశ్ గురించి మాట్లాడినా ప్రధాని మోదీ తక్షణం అమోదిస్తారు. విభజన తర్వాత ఇబ్బందులు ఎదుర్కొన్న ఆంధ్రప్రదేశ్‌కు పూర్తిగా సహకరించాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. క్వాంటం వ్యాలీ, ఏఐ ప్రాజెక్టుల కోసం జిల్లాల్లో ఏఐ శిక్షణ పొందేలా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. కేవలం ఐటీ గురించే కాదు ఆస్ట్రో ఫిజిక్స్ గురించి కూడా కేంద్రం ఆలోచిస్తోంది.. ఏపీ ప్రభుత్వంతో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రో ఫిజిక్స్ సంస్థ ఇవాళ ఒప్పందం చేసుకోవటం సంతోషకరం. ఏడాదిన్నరలో ఏపీ ఫ్యూచరిస్టిక్ కేపిటల్ నగరం అవుతుంది. అమరాతిలో కాస్మోస్ ఎ÷-లానెటోరియం నిర్మించాలని కోరుతున్నా. ఆచార్య నాగార్జునుడు లాంటి శాస్త్రీయ పరిశోధకులు నివసించిన ప్రాంతం ఇదని గుర్తు చేశారు. రేర్ ఎర్త్ మినరల్స్ పై కూడా కేంద్రం ఓ కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఈ రంగంలో కూడా ఏపీ పనిచేయాలని కోరుతున్నానని ఆమె అన్నారు.

# బీసీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం

మొదటి పేజీ తరువాయి

బీసీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపి ఈటల రాజేందర్ విమర్శించారు కోసం ఆ పార్టీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. రిజర్వేషన్లపై వెనక్కి తగ్గినందుకు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన డిమాండ్ చేశారు. తమకు అన్యాయం చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై బీసీలు కత్తులు నూరుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామాల్లో పూర్తి వ్యతిరేకత ఉందని.. ఇక, భారత రాష్ట్ర సమితి అభ్యర్థులు గెలిచే అవకాశమే లేదని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరుగుతున్నాయని చెప్పారు. గ్రామాల్లో మళ్లీ అభివృద్ధి జరగాలంటే భాజపాతోనే సాధ్యం. స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం సరిగా చేయలేదు. కుల ధ్రువీకరణ పత్రం కోసం సర్వర్లు పని చేయక అభ్యర్థులు ఇబ్బంది పడుతున్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌ను కాంగ్రెస్ తుంగలో తొక్కింది. బీసీ రిజర్వేషన్లపై డ్రామాలాడింది. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎంపీ ఈటల తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులకు గుర్తులు ఉండవని.. గెలిచిన వారిని కాంగ్రెస్ నుంచి గెలిచారని చెప్పుకుందామని భావిస్తున్నారేమో అంటూ సందేహం వ్యక్తం చేశారు. కానీ కాంగ్రెస్ చేసిన మోసానికి బీసీలు కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని...హామీ ఇచ్చేటప్పుడు తెలియదా? అంటూ అధికార పార్టీ నేతలపై నిప్పులు చెరిగారు. బీసీల జనాభా ఎంతో తేల్చకుండా రిజర్వేషన్లు ఎలా చేస్తారంటూ కాంగ్రెస్ సర్కారును ఆయన సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్‌లో నాడు బీఆర్ఎస్ భూములు లాక్కున్నట్టే నేడు కాంగ్రెస్ పార్టీ లాక్కుట్టుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ భూ కుంభకోణాల కు హద్దు లేదు.. దీనికి మూల్యం చెల్లించక తప్పదంటూ ఎంపీ ఈటల హెచ్చరించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలోనే అధిక భూములు లాక్కుంటున్నారంటూ సోదాహరణగా వివరించారు. భూముల కోసమే జీహెచ్ఎంసీ పరిధి విస్తరించినట్లు అయితే.. దాని కంటే దరిద్రం ఇంకోటి లేదని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

# హెచ్‌ఎండీఏ వేలం.. కోకాపేటలో ఎకరం రూ.151.25 కోట్లు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలం కోకాపేటలో భూములు.. కో అంటే కోట్లు పలుకుతున్నాయి. శుక్రవారం హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ(హెచ్‌ఎండీఏ) ఆధ్వర్యంలో కోకాపేటలోని నియోపోలిస్ లేఅవుట్‌లో నిర్వహించిన ఈ-వేలంలో ఎకరం రూ.151.25 కోట్ల రికార్డు ధర పలికింది. లక్ష్మీనారాయణ కంపెనీ ప్లాట్ నంబరు 15లో 4.03 ఎకరాలు.. ఎకరం రూ.151.25 కోట్లు చొప్పున, గోద్రెజ్ ప్రాపర్టీస్ ప్లాట్ నంబరు 16లో 5.03 ఎకరాలు.. ఎకరం రూ.147.75కోట్ల చొప్పున దక్కించుకున్నాయి. నియోపోలిస్‌లోని ప్లాట్ నంబర్ 15, 16లోని 9.06 ఎకరాలను ప్రభుత్వం వేలం వేయగా.. రూ.1,353 కోట్ల ఆదాయం లభించింది. ఈ లేఔట్ లో హెచ్‌ఎండీఏ ప్రారంభ ధర రూ.99కోట్లుగా నిర్ణయించింది. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన వేలం ప్రక్రియ సాయంత్రం 6గంటల వరకు కొనసాగింది.

హైదరాబాద్ చరిత్రలోనే ఎకరా రికార్డు ధర పలికింది. ఎకరా ఏకంగా రూ.151.25 కోట్లకు వేలంలో అమ్ముడు పోవడంతో స్థిరాస్తి మార్కెట్‌కు ఊపునిచ్చే అంశమని చెబుతున్నారు. ఈనెల 24వ తేదీన నియోపోలిస్ లేఔట్‌లో జరిగిన వేలంలో 18వ ప్లాట్ లో ఎకరా భూమి రూ.137.25 కోట్లు పలికింది. నాలుగు రోజుల వ్యవధిలోనే మరోసారి నిర్వహించిన ఈ-వేలంలో అదే లేఔట్ లో ఎకరా ధర అధికంగా రూ.151.25 కోట్లు పలకడం గమనార్హం. నియోపోలిస్‌లోనే 19, 20 ప్లాట్లలో మరో 8 ఎకరాలకు పైగా భూములకు వేలం నిర్వహించేందుకు హెచ్‌ఎండీఏ ఏర్పాట్లు చేసింది. డిసెంబరు 3వ తేదీన రెండు ప్లాట్లలో ఉన్న మరో 8 ఎకరాలు వేలం వేయనున్నారు. తర్వాత డిసెంబరు 5న కోకాపేట్ గోల్డెన్ మైల్‌లో ఉన్న మరో 1.98 ఎకరాలు వేలంలో విక్రయించనున్నారు.

### హెచ్‌ఎండీఏ పరిధిలో పెరిగిన అనుమతులు..

భవనాల నిర్మాణం, లేఅవుట్ల కోసం హెచ్‌ఎండీఏకు వచ్చే దరఖాస్తుల సంఖ్య క్రమేపీ పెరుగుతోంది. ఈ ఏడాదిలో ఇప్పటికే సంస్థకు రూ.వెయ్యి కోట్ల ఆదాయం సమకూరింది. కొత్త సంవత్సరంలో రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, మెదక్ జిల్లాల పరిధిలోని బైరాగిగూడ, చందానగర్, పుప్పాలగూడ, బాచుపల్లి, బౌరంపేట్, చెంగిచర్ల, సూరారం ప్రాంతాల్లో ఉన్న విలువైన ల్యాండ్ పార్శిళ్లను వేలం వేయనున్నారు. మొత్తంగా రూ.10వేల కోట్లు ఆదాయం రానుందని భావిస్తున్నారు.

# మన సుదర్శన చక్రం..

మొదటి పేజీ తరువాయి

మన మిషన్ సుదర్శన చక్ర.. శత్రువులను నాశనం చేస్తుంది" అని మోదీ వెల్లడించారు. శ్రీకృష్ణుడి స్ఫూర్తితో దేశానికి సుదర్శన చక్ర భద్రతా కవచాన్ని ఏర్పాటు చేయనున్నట్లు గతంలో ప్రధాని తెలిపిన సంగతి తెలిసిందే. రాబోయే పదేళ్లలో దేశంలోని అన్ని ముఖ్యమైన ప్రాంతాల్లో సాంకేతిక ఆధారిత వ్యవస్థల ద్వారా పూర్తిస్థాయి సురక్షా కవచం ఏర్పాటు చేయడమే ఈ మిషన్ ఉద్దేశం.

మోదీ అర్జునుడు..

అంతకుముందు ఉడుపిలో మోదీ రోడ్ షో నిర్వహించారు. అనంతరం కృష్ణ ఆలయానికి చేరుకున్న ప్రధానికి పుతిగే మఠాధిపతి సుగుణేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో అష్ట మఠాధిపతులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కనకన కిండి (కిటికీ) నుంచి శ్రీకృష్ణుడి మూలవిరాట్‌ను మోదీ దర్శించుకున్నారు. అనంతరం లక్ష కంఠ భగవద్గీత పారాయణంలో ప్రధాని పాల్గొన్నారు. గీతలోని 10 శ్లోకాలను ఆయన అలవోకగా పఠించారు. ఈ సందర్భంగా మఠాధిపతి మాట్లాడుతూ ప్రధానిపై ప్రశంసలు కురిపించారు. మోదీ అర్జునుడంటూ కొనియాడారు. ప్రధాని సేవలను ప్రశంసిస్తూ.. 'భారత భాగ్య విధాత' అనే బిరుదును ప్రదానం చేశారు.

# ఢిల్లీ పేలుడు ఉగ్ర కుట్ర సీన్ రీక్రియేషన్..

మొదటి పేజీ తరువాయి

ఢిల్లీ పేలుడు కేసు లో జాతీయ దర్యాప్తు సంస్థ తన దర్యాప్తును ముమ్మరం చేసింది. ఫరీదాబాద్ ఉగ్ర కుట్రలో భాగస్వామి అయిన డాక్టర్ షాహిన్ ను జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు సీన్ రీక్రియేషన్ కోసం నిందితులతో సంబంధమున్న అల్-ఫలా విశ్వవిద్యాలయానికి తీసుకువెళ్లారు. ఉగ్రకుట్ర దర్యాప్తులో భాగంగా ఈ కేసులో అరెస్టు చేసిన ఏడుగురు నిందితులను లఖ్‌నవూ, కాన్పూర్, సహరన్‌పూర్, ఫరీదాబాద్, జమ్మూకశ్మీర్‌లకు తీసుకువెళ్లనున్నట్లు తెలుస్తోంది. అల్-ఫలాలో దర్యాప్తు తర్వాత తదుపరి విచారణ కోసం షాహిన్‌ను లఖ్‌నవూ, కాన్పూర్‌లకు తీసుకువెళ్లనున్నారు. అనుమానితులకు ఆయా ప్రదేశాల్లోని వ్యక్తులతో ఉన్న పరిచయాలు, ఎవరెవరు వారికి సహకరించారు అనే విషయాలను తెలుసుకోవడానికి ఈ చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఉగ్ర నెట్‌వర్క్‌తో మరికొందరు వైద్యులకు కూడా సంబంధాలు ఉండే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఉగ్ర మాడ్యూల్ ఆసుపత్రులు, క్లినిక్‌ల ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తోందని.. సహాయం కోసం విద్యావంతులైన వ్యక్తులను నియమించుకుంటున్నట్లు గుర్తించామన్నారు.

**బహుభార్యాత్వానికి పదేళ్ల జైలు**

ఫరీదాబాద్ మాడ్యూల్ తో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణల నేపథ్యంలో ఎన్ఐఏ అధికారులు డాక్టర్ షాహిన్ సహా ఏడుగురిని అరెస్టు చేశారు. తామంతా కలిసి దాదాపు రెండేళ్ల నుంచి అమ్మోనియం నైట్రేట్ వంటి పేలుడు పదార్థాలను సేకరిస్తున్నట్లు ఆమె అంగీకరించింది. వీటిని ఉపయోగించి పాక్‌కు చెందిన జైషే ఉగ్ర సంస్థ కోసం దేశవ్యాప్తంగా దాడులు చేసేందుకు సన్నాహాలు చేసినట్లు తెలిపింది. గురువారం విచారణలో భాగంగా డాక్టర్ షాహిన్ తన భార్య అని సహ నిందితుడు ముజమ్మిల్ షకీల్ పేర్కొన్నట్లు అధికారులు వెల్లడించారు. అల్-ఫలా యూనివర్సిటీ సమీపంలోని మతపరమైన ప్రదేశంలో వారి వివాహం జరిగినట్లు తెలిపాడన్నారు.

భారత్‌లో జైషే మహిళా బ్రిగేడ్‌ల ఏర్పాటుకు షాహిన్ ఆన్‌లైన్ కోర్సులు ప్రారంభించినట్లు నిఘా వర్గాలు ఇప్పటికే గుర్తించడంతో అల్-ఫలాలోని ఇతర మహిళా వైద్యులను కూడా ఆమె ప్రభావితం చేసి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. యూనివర్సిటీలో ఎవరైనా ఉగ్ర మద్దతుదారులు ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని.. వారిని గుర్తించడానికి నిఘా వర్గాలు పని చేస్తున్నాయన్నారు.

# 'బంగారం ధరలు నిర్ణయించే స్థాయికి భారత్'

మొదటి పేజీ తరువాయి

ఇందుకు సొంత గనుల నుంచి వచ్చే బంగారం కీలక భూమిక పోషిస్తుందని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి. వచ్చే దశాబ్ద కాలంలో దేశ బంగారు అవసరాలను సుమారు 20 శాతం సొంత గనులే తీర్చనున్నాయని అభిప్రాయపడ్డాయి. ఈ మేరకు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జెమ్స్ అండ్ జ్యువెలరీ కాన్ఫరెన్స్‌లో పలువురు పరిశ్రమ ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు.

వికసిత్ భారత్-2047 లక్ష్యాన్ని చేరుకోవడంలో గోల్డ్ మైనింగ్ కీలక భూమిక పోషించబోతోందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ఇండియా రీజనల్ సీఈఓ సచిన్ జైన్ అన్నారు. దేశీయంగా గనుల తవ్వకం వల్ల ఇండియన్ గోల్డ్‌కు ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు ఉపాధి అవకాశాలు, ఈ రంగంలో విదేశీ పెట్టుబడులు కూడా వస్తాయని చెప్పారు. దేశంలో గణనీయమైన బంగారు గనులు లేకపోవడం, గోల్డ్ బ్యాంకింగ్ వ్యవస్థ లేకపోవడం వల్ల ప్రైస్ టేకర్‌గా ఉన్నామని చెప్పారు. ప్రస్తుతం లండన్ ఏఎం, పీఎం బెంచ్‌మార్క్ ధరలను అనుసరిస్తున్నామని చెప్పారు. ఆర్‌బీఐ, బ్యాంకింగ్ వ్యవస్థలో వస్తున్న మార్పులతో రానున్న రోజుల్లో మనమే ధరలు నిర్ణయించే స్థాయికి చేరుకుంటామని సచిన్ జైన్ ధీమా వ్యక్తంచేశారు. వచ్చే రెండు మూడేళ్లలో భారత్ ప్రపంచ జ్యువెలరీ హబ్‌గా ఎదగనుందని అభిప్రాయపడ్డారు.

**ఆరు త్రైమాసికాల గరిష్ఠానికి జీడీపీ.. క్యూ2లో 8.2%**


భారతీయుల దగ్గర సుమారు 25 వేల టన్నుల బంగారం ఉందని ఆదిత్య బిర్లా గ్రూప్‌నకు చెందిన నోవల్ జువెల్స్ సీఈఓ సందీప్ కోహ్లీ అన్నారు. ప్రభుత్వం వద్ద 800 టన్నుల బంగారం ఉందన్నారు. అదే స్విట్జర్లాండ్ ప్రభుత్వం వద్ద వెయ్యి టన్నులుంటే.. ప్రజల వద్ద 200 టన్నులు మాత్రమే ఉందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగదారుగా ఉన్న భారత్.. బంగారం ధరలను నిర్ణయించే స్థితిలో లేకపోవడం తనకు ఆశ్చర్యం కలిగిస్తోందని కోహ్లీ అన్నారు. అయితే ఖరీదైన కారు, స్మార్ట్‌ఫోన్ కొనుగోలు విషయంలో లేని ఆందోళన.. బంగారం విషయంలో మాత్రం ఉంటోందన్నారు. ఆన్‌లైన్‌లో పోల్చుకునే సౌలభ్యం లేకపోవడమే కారణమని చెప్పారు.

బంగారం ధరలు నిర్ణయించడంలో ప్రపంచ స్థాయికి ఎదగాలంటే సోర్సింగ్, మార్కెటింగ్ ప్రక్రియలో పూర్తి పారదర్శకత అవసరమని ఎంఎంటీసీ పీఏఎంపీ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ సమిత్ గుహ అన్నారు. బీఐఎస్ అందిస్తున్న హాల్‌మార్కింగ్‌ను కొనియాడుతూనే మరింత మెరుగైన విధానాలు అవసరమని అభిప్రాయపడ్డారు. 2012-13 ఆర్‌బీఐ విధించిన నిబంధన వల్ల 24 క్యారెట్ బులియన్ ఎగుమతిపై నిషేధం ఎదుర్కొంటున్నామని చెప్పారు. గ్లోబల్ ఎక్స్ఛేంజీలో భారతీయ బులియన్ సరఫరా చేయాలంటే ఈ నిబంధనపై ఒకసారి పునరాలోచన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# విద్యార్థులకు కల్తీ ఆహారం..

## ఎంత మందిని జైలుకు పంపారు?: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి




రెండేళ్లుగా తన వద్దే ఉన్న విద్యాశాఖపై ముఖ్యమంత్రి ఎన్ని సార్లు సమీక్షలు చేశారు? విద్యార్థులకు కల్తీ ఆహారం పెడుతున్న ఎంత మందిని జైలుకు పంపారని నిలదీశారు. ముఖ్యమంత్రి మాటలకు విలువ లేదు, ఆచరణకు దిక్కులేదని విమర్శించారు. బడిలో చదువుకోవాల్సిన విద్యార్థులు.. పురుగులన్నం వద్దని రోడ్లెక్కి నిలదీస్తుంటే ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రిగా.. సీఎం రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. స్కీమ్‌లు లేవు గానీ.. ఎందులో చూసినా స్కామ్‌లేనని హరీశ్ రావు మండిపడ్డారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లలకు పురుగులన్నం పెట్టిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మహాత్మ జ్యోతి రావు పూలే వర్ధంతిలో పాల్గొన్న మార్కెట్ వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్





**తెలుగు వెలుగు నవంబర్ 28**
మహాత్మా జ్యోతి రావు పూలే వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి చంద్ర మోహన్, మాట్లాడుతూ సామాజిక విప్లవ కారుడు మరియు సంఘసంస్కర్త మాత జ్యోతిరావు పూలే గారి వర్ధంతిని పురస్కరించుకొని ఈరోజు శంకరపల్లి చౌరస్తా లో ఘనంగా నివాళులు అర్పించారు దేశం గర్వపడే మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అనడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు రాజేశ్వర్ గౌడ్, రఘునందన్ రెడ్డి, సామజిక వేత ప్రేమ్ కుమార్ గౌడ్ వడ్డే నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగుల ఆశాజ్యోతి... పూలే



- విక్కుర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు

**వేములవాడ తెలుగు వెలుగు**
సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిబాపూలే 135వ, వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "స్వతంత్ర భారతానికి గాంధీజీ 'మహాత్మా' అయితే, స్వతంత్ర భారతానికి వందేళ్ల ముందే బడుగు బలహీన వర్గాలచే 'మహాత్ముడి'గా జననీరాజనాలు అందుకున్న సామాజిక కార్యకర్త, మేధావి, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త జ్యోతిబాపూలే. 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించిన జ్యోతిరావు గోవిందరావు పూలే అన్ని రకాలుగా బడుగు బలహీన వర్గాల ప్రజల వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు అని, ఏడాది వయసులోపే తల్లిని కోల్పోయిన పూలే ఒక మరాఠీ పాఠశాలలో ప్రాథమిక విద్య నభ్యసించి, తరువాత చదువు మానివేసి వ్యవసాయంలో తండ్రికి సాయంగా ఉండేవాడని, పుస్తక పఠనం పట్ల చాలా ఆసక్తి కలిగి ఉన్న పూలేను చూసి, ఒక ఉపాధ్యాయుడు జ్యోతిబాపూలే తండ్రిని ఒప్పించి ఆయన విద్యాభ్యాసం కొనసాగేలా చేశారని, చిన్నప్పుడే మానవ హక్కుల ప్రాథమిక సూత్రాలపై జ్ఞానాన్ని పూలే సంపాదించాడని, జ్యోతిబా పూలేకు చిన్నప్పటినుండే శివాజీ అంటే అభిమానం ఎక్కువ అని, శివాజీ,జార్జి వాషింగ్టన్ ల జీవిత చరిత్రలు ప్రభావితం చేయడంవల్ల దేశభక్తి, నాయకత్వ గుణాలు అలవాటయ్యాయని, సమాజంలో సగభాగమైన స్త్రీలు నిరక్షరాస్యులు అయితే ఈ సమాజం ఎలా అభివృద్ధి చెందుతుందని, స్త్రీలు విద్యావంతులు కావాలని, ముందు తన భార్య సావిత్రిబాయిని పాఠశాలకు పంపి అందరికీ ఆదర్శంగా నిలిచాడని, ఆనాటి సమాజంలో జరిగే బాల్య వివాహాల వల్ల చిన్నతనంలోనే వితంతువులైన మహిళలకు పునర్వివాహాలపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చాడని, దేశంలోని మొట్టమొదటిగా 'బాల హత్య ప్రతిబంధక్ గృహ' కేంద్రాన్ని స్థాపించి వితంతు గర్భిణి స్త్రీలకు అండగా నిలిచాడని, సమ సమాజ స్థాపనకై శ్రమించిన జ్యోతిబాపూలే 1890 నవంబర్ 28న కన్నుమూశారని"పేర్కొన్నాడు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తూర్పుగోదావరి జిల్లాలో చేరనున్న మండపేట,రాయవరం, కపిలేశ్వరం?

- ప్రతిపాదిత మార్పులపై అభ్యంతరాలు,సూచనలు తెలపాలన్న కలెక్టర్




**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/రాజమహేంద్రవరం):**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన కొన్ని మండలాల పునర్వ్యవస్థీకరణకు ప్రభుత్వం కొన్ని ప్రతిపాదనలు ప్రకటించిందని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉత్తమ పరిపాలన, ప్రజాసేవల మెరుగుదల, ప్రాంతీయ అభివృద్ధి దృష్ట్యా మండపేట, రాయవరం, కపిలేశ్వరం మండలాలను కోనసీమ జిల్లాలోని రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ నుండి తూ.గో.జిల్లా రాజమహేంద్రవరం రెవిన్యూ డివిజన్ కు బదిలీ చేయడానికి ప్రభుత్వం ముందస్తు నోటీసు జారీ చేసిందని ఆ ప్రకటనలో కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. ప్రతిపాదిత మార్పులపై సంబంధిత ప్రజలు తమ అభ్యంతరాలు, సూచనలు వ్రాతపూర్వకంగా ఆంగ్లం లేదా తెలుగులో 30 రోజుల్లో తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపించాలని ఆ ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సూచనలను పంపి సహకరించాలని కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు.

# ఎస్ జి ఎఫ్ తెలంగాణ రాష్ట్ర చెస్ జట్టుకు మేనేజర్ గా రాజామల్లయ్య నియామకం

**కొడిమ్యాల తెలుగు వెలుగు**
69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ క్రీడల్లో పాల్గొంటున్న తెలంగాణ రాష్ట్ర చెస్ జట్టుకు మేనేజర్ గా రాజామల్లయ్య ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి డాక్టర్ ఏ. ఉషారాణి ఉత్తర్వులు జారీ చేశారు .త్రిపుర రాష్ట్ర రాజధాని అగర్తాలో ఈనెల 27 నుంచి 30 వరకు నిర్వహిస్తున్న 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ చెస్ జాతీయ క్రీడల్లో పాల్గొంటున్న తెలంగాణ రాష్ట్ర బాలికల జట్టుకు మేనేజర్ గా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజామల్లయ్య నియామకమయ్యారు. అగర్తాలో త్రిపుర రాష్ట్ర యువజన సర్వీసులు మరియు క్రీడా శాఖ




మాత్యులు టింకు రాయ్ చేతుల మీదుగా గురువారం సాయంత్రం 5 గంటలకు జాతీయ చెస్ పోటీలను ప్రారంభించారు. ఈ క్రీడల్లో గురువారం రాత్రి 8 గంటలకు నిర్వహించిన పోటీల్లో మన తెలంగాణ రాష్ట్ర జట్టు మొదటి రౌండ్లో బాలికల విభాగంలో ఉత్తరప్రదేశ్ పై, బాలుర జట్టు ఒడిస్సా రాష్ట్ర జట్టుపై 4-0, 3-1 బోర్డ్ స్కోర్ తో విజయం సాధించినట్లు శుక్రవారం ఉదయం రాజామల్లయ్య తెలిపారు. రాజా మల్లయ్య ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్జీఎఫ్ కార్యదర్శి డాక్టర్ ఏ. ఉషారాణి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ పోటీల్లో మేనేజర్ గా పాల్గొనడానికి తోడ్పాటు అందించిన జగిత్యాల జిల్లా డీఈవో కే. రాము నాయక్ , ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి టి. చక్రధర్ రావు లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బాలికల జట్టు తప్పకుండా జాతీయ చెస్ చాంపియన్ గా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి







- ఎస్టియు నాయకుల డిమాండ్

**బెజ్జంకి, తెలుగు వెలుగు**
2010 కంటే ముందు నియామకమైన ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని ఎస్టియు బెజ్జంకి మండల శాఖ డిమాండ్ చేసింది. మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి రామంచ రవీందర్, మండల అధ్యక్షులు నారోజు శంకరాచారి మాట్లాడారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2010కు ముందే విధుల్లో చేరిన సీనియర్ ఉపాధ్యాయులకు మళ్లీ టెట్ పరీక్ష తప్పనిసరి చేయడం అనవసరం. సుప్రీంకోర్టు తీర్పు మేరకు సర్వీస్ కొనసాగించాలన్నా, ప్రమోషన్‌ల కోసం ప్రయత్నించాలన్నా టెట్ ఉత్తీర్ణత అవసరం కావడంతో ఇన్-సర్వీస్ టీచర్లు ఆందోళన చెందుతున్నారు. అని తెలిపారు.
అశాస్త్రీయంగా మారిన టెట్ సిలబస్ కారణంగా సీనియర్ ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆర్టీఈ చట్టం, యెన్సిటిఈ నిబంధనల్లో మార్పులు చేసి, డీఎస్సీ ద్వారా కొత్తగా నియామకమయ్యే వారికి మాత్రమే టెట్ విధానం వర్తించాలి అని కోరారు.
ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పరిగణించి, గౌరవ ముఖ్యమంత్రి ద్వారా కేంద్రాన్ని ఒప్పించి ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కల్పించాలని డిమాండ్ చేశారు.సభలో ఎస్టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వడ్లకొండ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి యాలాల రాజమల్లు, ఉపాధ్యాయులు సి.హెచ్. మంజుల, ఐ. శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పట్ల నిర్లక్ష్య ధరణితో కూటమి ప్రభుత్వం: మాజీ ఎమ్మెల్యే సత్తి



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/బలభద్రపురం):**
ధాన్యం కొనుగోలు విషయంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని మాజీ ఎమ్మెల్యే, అనపర్తి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి విమర్శించారు. శుక్రవారం బిక్కవోలు మండలం బలభద్రపురంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి ప్రభుత్వం రైతుల పట్ల వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ ద్వారా ధాన్యం కొనుగోళ్లలో ఎటువంటి పరిమితి ఉండేది కాదని ప్రస్తుత కూటమి ప్రభుత్వం మొదట రైతుల నుండి 25 బస్తాలే కొనుగోలు చేస్తామని పరిమితి పెట్టగా వైసిపి రైతుల పక్షాన చేసిన పోరాటం కారణంగా 30 బస్తాలకు పెంచడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే సత్తి తెలిపారు. రైతుల ధీన పరిస్థితిని కూటమి ప్రభుత్వం ఆలోచించలేదని మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బెజ్జంకిలో ఎడ్యూక్వెస్ట్ -2025 ఇంగ్లీష్ ప్రతిభా పోటీలు

**బెజ్జంకి, తెలుగు వెలుగు**
ఈఎల్టీఏ తెలంగాణ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ భాషా ప్రతిభను అభివృద్ధి చేయడానికి నిర్వహించిన ఎడ్యూక్వెస్ట్-2025 మండల స్థాయి పోటీలు శుక్రవారం జడ్పీ బాయ్స్ స్కూల్ లో జరిగాయి. కార్యక్రమాన్ని కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ శ్రీ కె. శ్రీరాములు ప్రారంభించి, ఇంగ్లీష్ ప్రావీణ్యం ప్రతి విద్యార్థికి అత్యవసరం అని తెలిపారు.

**టీఈఓ(వ్రాత పరీక్ష) ఫలితాలు:**

జడ్పీ పాఠశాలల సీనియర్స్: 1వ స్థానం - జి. అభిఘ్నా (కల్లేపల్లి), 2వ స్థానం - డి. జశ్వంత్ (రెగులపల్లి)
జూనియర్స్: 1వ స్థానం బి. శృతిక (దాచారం), 2వ స్థానం - బి. హర్షవర్ధన్ (గాగిల్లాపూర్)
మోడల్ స్కూల్ & కస్తూర్బా విభాగం:
సీనియర్స్: 1వ టి. కృతిశా కీర్తి (మోడల్ స్కూల్ బెజ్జంకి), 2వ జె. రిషిత (కస్తూర్బా బెజ్జంకి)
జూనియర్స్ 1వ జి. హర్షితా, 2వ ఆర్. శ్రావ్య

**ఎలక్యూషన్ పోటీలు:**



జడ్పీ సీనియర్స్: 1వ కె. అక్షయ (గుండారం), 2వ జి. అభిఘ్నా (కల్లేపల్లి)
జడ్పీ జూనియర్స్
1వ తేజశ్విని (గుండారం), 2వ ఎస్. అరవింద్ (తొటపల్లి)
మోడల్ స్కూల్ & కస్తూర్బా సీనియర్స్: 1వ కవ్యా (మోడల్ స్కూల్), 2వ డి. వర్షిత (కస్తూర్బా)
జూనియర్స్: 1వ జె. శ్రీవర్షిణి (కస్తూర్బా), 2వ కె. మధుమిషా (మోడల్ స్కూల్)
ముఖ్య అతిథిగా హాజరైన బెగంపేట్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ జె. గోపీకృష్ణ ఇంగ్లీష్ ప్రాముఖ్యత పెరుగుతోందని పేర్కొని బహుమతులు పంపిణీ చేశారు.
పోటీలను ఈఎల్టీఏ మండల కన్వీనర్ బి.వి. ప్రవీణ్‌కుమార్, కో%-%కన్వీనర్ కె. రవీందర్ నిర్వహించగా, న్యాయనిర్ణేతగా బెజ్జంకి ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ టి. రాజ రమణారావు పనిచేశారు.

# కూకట్పల్లి నల్ల చెరువుకి వడ్డేపల్లి నర్సింగరావు పేరు పెట్టాలి...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్ పల్లిలో హైడ్రా అభివృద్ధి చేసిన నల్ల చెరువు కు దివంగత నేత, ఉమ్మడి రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వడ్డేపల్లి నర్సింగ్ రావు పేరు పెట్టాలని కూకట్పల్లి కూకట్పల్లి ప్రాంతానికి చెందిన పలువురు నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు స్థానికుల ద్వారా సంతకాల సేకరణ చేసి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేశ్ కు వినతి పత్రం ద్వారా శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కంటెస్టెడ్ ఏం ఎల్ ఏ అభ్యర్థి సంజీవ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండల్ రెడ్డి, లక్ష్మీ నారాయణ, దేశాల్ మిత్ర మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అవసరాలు పెరుగుతున్నాయి.. సదుపాయాలు తగ్గిపోతున్నాయి...

» సికిఎం ఆసుపత్రిని సందర్శించిన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య (ఏఐఎడ్వి డబ్ల్యు) బృందం
» తక్షణమే సదుపాయాలు కల్పించాలి





**తెలుగు వెలుగు వరంగల్ నవంబర్ 28**
పేద మధ్యతరగతి ప్రజల కోసం నిర్మించిన సికేఎం ఆసుపత్రిలో సమస్యలు తాండవిస్తున్నాయని, సౌకర్యాల లేమితో, గర్భిణీ స్త్రీలు నానా అవస్థలు పడుతున్నారని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య (ఏఐఎడ్వి డబ్ల్యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ, జిల్లా కార్యదర్శి కనకం సంధ్య అన్నారు. ఈరోజు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య (ఏఐఎడ్వి డబ్ల్యు) బృందం సి కె ఎం ఆసుపత్రిని సందర్శించి గర్భిణీలు, బాలింతలు దగ్గరికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ, జిల్లా కార్యదర్శి కనకంసంధ్య మాట్లాడుతూ, సి కె ఎం ఆస్పత్రి 60 పడకల నుంచి 100 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ అయినప్పటికీ, సదుపాయాలు,వసతులలో మెరుగైన నిర్వహణ లేదని రోజుకు 300 నుంచి 400 మంది ఓపి పేషన్స్ వస్తున్నారని అలాగే 20 నుంచి 30 డెలివరీలు జరుగుతున్నాయని కానీ సిబ్బంది కొరత సేవల స్థాయి తగ్గిపోవడంతో రోగుల సంరక్షణ ప్రమాదంలో పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సికేఎం ఆస్పత్రిలో సుమారు 26% పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఫలితంగా గర్భిణీలు వైద్య పరీక్షలు ల్యాబ్ టెస్టులు, స్కానింగ్ కోసం ఆసుపత్రిలో సదుపాయాలు లేకపోవడంతో వారు ప్రైవేటు డయాగ్నస్టిక్స్ కు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని,ఇది వారి కుటుంబాలకు ఆర్థిక భారాన్ని పెంచుతుందని వారు అన్నారు. అంతే కాదు సికేఎం ఆస్పత్రిలో రోగుల నుండి సిబ్బంది డబ్బులు బాగా వసూలు చేస్తున్నారని డెలివరీ అయిన పేషెంట్ ని బెడ్ మీదకి షిఫ్ట్ చేయాలంటే 500 రూపాయలు, పాప లేక బాబుని శుభ్రం చేయాలంటే 1000 రూపాయల చొప్పున అడుగడు గున డబ్బులు వసూలు చేస్తున్నారని పేషంట్స్ పేరెంట్స్ చెబుతున్నారని, ఆసుపత్రిలో ఈ ఆర్థిక దోపిడీని అరికట్టాలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే సికేఎం ఆసుపత్రి పైన దృష్టి పెట్టాలని, ఖాళీగా ఉన్న అన్ని పోస్టులు రేడియాలజీ,,ల్యాబ్ టెక్నీషియన్లు, నర్సులు,శానిటేషన్ పని వర్కర్లను వెంటనే భర్తీ చేయాలని ఆసుపత్రిలో వసతి లోపాలు తీర్చేందుకు తగిన నిధులు కేటాయించాలని, ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లాల్సి వస్తున్న పేద మధ్యతరగతి గర్భిణీల కుటుంబాల కోసం ఉచిత లేదా తక్కువ చార్జీల సేవల పథకం అమల్లోకి తేవాలని, ఆస్పత్రి నిర్వహణలో పేషంట్- ఫస్ట్ విధానం, పారదర్శకత బాధ్యత వహించే ప్రమాణాలను అమలు చేయాలని, ఒక సమగ్ర సమీక్ష మరియు పైలెట్ కమిటీ నియమించి ఆసుపత్రులను వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమైక్య(ఏఐఎడ్వి డబ్ల్యు) గా డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య జిల్లా కమిటీ సభ్యురాలు ఈక.యమున, పెండ్యాల. లలిత, బెల్లంపల్లి. భారతి, పల్లెపు. మంజుల, జక్కుల జక్కుల కోమల. కోమల తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా, సోనియా గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే నాగరాజు చిత్రపటాలతో ఇందిరమ్మ ఇల్లు గృహం ప్రవేశం..





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 28**

ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని వంగపహాడ్ గ్రామ మరుపాక అనిత %-% శివ దంపతులు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రభుత్వం నుంచి కేటాయించిన ?5 లక్షల ఆర్థికసహాయంతో గృహ నిర్మాణాన్ని పూర్తిచేసుకున్నారు. వినూత్న రీతిలో ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే నాగరాజు చిత్రపటాలతో కొత్త గృహానికి నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు పాల్గొని రిబ్బన్ కట్ చేసి గృహాన్ని ప్రారంభించి కుటుంబ సభ్యులకు వస్త్రాలు అందించి ఆశీర్వదించారు.
అనంతరం ఎమ్మెల్యే నాగరాజు కుటుంబ సభ్యులకు వస్త్రాలు అందించి ఆశీర్వదించారు. గ్రామ ప్రజలతో మాట్లాడిన ఆయన, పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలు ఇలాంటి కుటుంబాలకు చేరడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. తదనంతరం గ్రామంలో పర్యటించి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ%ొ%ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో పథకాలు అమలు చేస్తోంది. ముఖ్యంగా గృహరహితులకు ఇళ్లు కల్పించేందుకు భారీగా నిధులు కేటాయించడం ద్వారా వేలాది కుటుంబాలకి సొంతిల్లు కలనే నిజం అవుతోంది. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంలో నాణ్యతతో పాటు వేగవంతంగా పనులు పూర్తి చేసేలా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయాలి. లబ్ధిదారులు కూడా ప్రభుత్వం అందించిన సాయం సద్వినియోగం చేసుకొని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలి," అన్నారు.అలాగే గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణకు సమగ్ర ప్రణాళికతో పనిచేస్తామని, ప్రతి ఇంటి సమస్యను గుర్తించి పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. గృహ ప్రవేశం చేసిన మరుపాక అనిత - శివ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, పిఎసిఎస్ చైర్మన్ రాజేష్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ సముద్రాల మధు, గ్రామ పార్టీ అధ్యక్షుడు నల్బోలు రవి, మారుతా రవి, రమేష్ రెడ్డి అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# మహాత్మ పూలే భారత చరిత్రలో చిరస్మరణీయుడు.




» వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు. వలస సుధీర్.

**తెలుగు వెలుగు ప్రతినిధి: న్యాయవిభాగం హనుమకొండ.**
వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ హాలు నందు నేడు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.
అధ్యక్షులు వలుస సుధీర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా వలుస సుధీర్ మాట్లాడుతూ...
సమాజంలో అణగారిన వర్గాల అభివృద్ధికోసం జీవితాంతం పోరాడిన పూలే సేవలను స్మరించుకుంటూ అధ్యక్షులు




వలుస సుధీర్ మాట్లాడుతూ..
న్యాయం, సమానత్వం, విద్య%-%మూడు లక్ష్యాలతో పూలే చేపట్టిన సంస్కరణలు నేటి వ్యవస్థకు కూడా అవసరమంటూ ఆయన చూపిన దారిలో నడవాలని పిలుపునిచ్చారు.
మహిళా విద్య, బాలికల సాధికారత, శూద్రాతిశూద్రుల ప్రగతి కోసం జీవిత పర్యంతం ఆయన చేసిన నిస్వార్థ కృషి పూలేని భారత చరిత్రలో చిరస్మరణీయం చేసిందని ఆయన అభిప్రాయపడ్డారు.

**పూలే దాదాపు రెండువందల సంవత్సరాల క్రితం జన్మించి**
నాటి వ్యవస్థలో వున్న సామాజిక అణిచివేతపై అసమానతలపై తిరగబడి ప్రజలను చైతన్య పరిచిన తొలి సాంఘీక సంస్కర్త అంటూ, పూలే ను అంబేద్కర్ కూడా తన గురువుగా గర్వంగా ప్రకటించుకున్నారని తెలుపుతూ, మహిళా విద్య, సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల అభివృద్ధికోసం పూలే చేసిన సేవలను వక్తలు స్మరించుకున్నారు. పూలే చూపించిన మార్గం న్యాయవ్యవస్థలోనూ సమానత్వం, న్యాయం వంటి విలువలను మరింత బలపరుస్తుందని వారు అన్నారు.
కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మైదం జయపాల్, ప్రధాన కార్యదర్శి డి. రమాకాంత్ , సంయుక్త కార్యదర్శి ముసిపట్ల శ్రీధర్ , మహిళా సంయుక్త కార్యదర్శి శశిరేఖ , సీనియర్ ఈసి ఇజ్జగిరి సురేష్, మహిళా ఈసి కళకోట్ల నిర్మల జ్యోతి , బార్ కౌన్సిల్ సభ్యులు బైరపాక జయాకర్ , సీనియర్ న్యాయవాదులు కల్వల అంబరీష్ , దాసరి ప్రేమసాగర్ ,కోటేశ్వర్ రావు గంధం శివ, గుడిమల్ల రవికుమార్,మట్టెవాడ విజయ్ కుమార్, సూరం నరసింహస్వామి,అయిత ప్రసాద్,సాయిని నరేందర్, గురిమిళ్ల రాజు, జన్ను పద్మ , రాచకొండ ప్రవీణ్, సిద్ధు నాయక్, తదితర సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొని నివాళులర్పించారు.

# గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలి

» ప్రెస్ మీట్ లో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య డిమాండ్




**తెలుగు వెలుగు వరంగల్ నవంబర్ 28**
వరంగల్ తూర్పు నియోజకవర్గం సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉర్సు గుట్ట వద్ద గల సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయం రామ సురేందర్ భవన్ లో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య అధ్యక్షతన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య మాట్లాడుతూ.. వరంగల్ నగరంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలకు భూ పోరాటాలు నిర్వహించి వేల మందికి గుడిసెలు వేయించడం జరిగిందని వీరంతా పేద వర్గాలకు చెందిన వారిని ఇప్పటివరకు వారికి ప్రభుత్వం పట్టాలు ఇవ్వకపోవడం అన్యాయమని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇండ్ల పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మాణం చేయించి గుడిసెలు లేని నగరంగా చేస్తానని హామీ ఇచ్చి పది సంవత్సరాలు అధికారంలో ఉండి పేద ప్రజలను పట్టాలు ఇవ్వకుండా మోసం చేసిందని అన్నారు. 2023 ఎన్నికల ముందు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేదలకు ఇండ్ల పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చి ఓట్లు వేయించుకున్నారు. అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇచ్చిన హామీ అమలు చేయలేదు. వరంగల్ నగరంలో అనేక ప్రభుత్వ భూములను అక్రమార్కులు ఆక్రమించుకొని దర్జాగా బిల్డింగులు కట్టుకుంటే చూస్తూ ఊరుకున్నటువంటి ప్రభుత్వాలు.. పేద ప్రజల గుడిసెలకు మాత్రం పట్టాలు ఇవ్వట్లేదని ఆరోపించారు. వరంగల్ , హనుమకొండ, వర్ధన్నపేట తదితర ఏరియాలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు పేద ప్రజలకు పట్టాలు ఇవ్వడానికి చొరవ చూపాల్సిన అవసరం ఉందని అన్నారు.
జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య మాట్లాడుతూ.. వరంగల్ నగరంలోని గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ డిసెంబర్ రెండవ తారీకు నుండి ఆరవ తారీకు వరకు మండల ఆఫీసుల ముందు నిరాహార దీక్షలు చేస్తామని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి పట్టాలు సాధించేవరకు విశ్రమించబోమని అన్నారు.
ఈ ప్రెస్ మీట్ లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సింగారపు బాబు, ఆరూరి కుమార్, ఎండి బషీర్, వల దాసు దుర్గయ్య, గుడిసె సెంటర్ల నాయకులు రామ సందీప్, ఉసిల్ల కుమార్, ప్రభాకర్, జానీ, రవి, సాంబయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# మహాత్మ జ్యోతిరావు పూలే కు ఘన నివాళులు




**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 28**
హనుమకొండ జి డబ్ల్యూ సి కాజీపేటలోని డీజిల్ కాలనీ చౌరస్తాలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసునూరి మనోహర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీ సోదరులు రాజారపు యాదగిరి ,కొమరవెల్లి శ్రీనివాస్ లు పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పసునూరి మనోహర్ మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే 18వ శతాబ్దంలో అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసి ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల ఐక్యతకు పాటుపడినాడని, 1848 సంవత్సరంలో ప్రథమ బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి బాలికలకు ఉన్నత విద్యను అందించినారు.1868లో అస్పృశ్యులకు నీళ్లు, వసతి సౌకర్యం ఏర్పాటు చేసినారు...
1873లో సత్యశోధక్ సమాజం ఏర్పాటు చేసినారు..
అనేక రచనలు చేసి సమాజాన్ని ఉత్తేజపరిచరన్నారు. ముఖ్యంగా గులాంగిరి, షిత్కర్యాచఆసుద్ అను రచనలు చేసి సమాజాన్ని మేలు కోల్పినరని పసునూరి మనోహర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గబ్బెట ఎల్లేష్, కొమురవెల్లి శ్రీనివాస్ ,బాదావత్ రాము, కేశబోయిన రమేష్ కుమార్, ఎర్ర శ్రీనివాసరావు, పొలిమేర గోపి, పొడి శెట్టి జార్జి ,రాజారపు యాదగిరి, మహమ్మద్ బిలాల్ ,మాచర్ల శేఖర్, కంకణాల సురేందర్, సిరిసిపల్లి సుధాకర్, కొండ్ర తిరుపతి, నదునూరి జానకిరామ్, నందిపాక శంకర్, కందిరాజు, బొడ్డు దేవయ్య, నదునూరి శ్రీనివాసరావు, టీ సమ్మయ్య, నదునూరి దుర్గాప్రసాద్, అచ్చయ్య,ఐలయ్య, వి శ్రీనివాస్ , నదునూరి రాజా లక్ష్మణ్ ,రాజు, లక్ష్మయ్య తదితరులు హాజరై మహాత్మ జ్యోతిరావు పూలేకు నివాళులు అర్పిస్తూ పండ్లు పంపిణీ చేయడం జరిగింది.

# సయ్యద్ ఇంతియాజ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 28**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇంతియాజ్ జన్మదినం సందర్భంగా, ఆయన శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజును సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు స్వయంగా కేక్ కట్ చేయించి, సయ్యద్ ఇంతియాజ్‌కు శాలువా కప్పి సన్మానం చేసి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో జన్మదినాలు ఆనందంగా జరుపుకుని, రాజకీయ రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు.
ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నది బీజేపీయే

» టీ-పీసీసీ ఉపాధ్యక్షుడు నవాబ్ ముజాహిద్ అలంఖాన్



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 28**
తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నది బీజేపీ నేతలేనని టీ-పీసీసీ ఉపాధ్యక్షుడు నవాబ్ ముజాహిద్ అలంఖాన్ అన్నారు. శుక్రవారం బర్కత్ పుర లోని తన నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ బీసీల నడ్డి విరిచిన బీజేపీ నాయకులు ఇప్పుడు రిజర్వేషన్ల గురించి మాట్లాడటం సిగ్గుచేటు అని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేసిందని, బీసీ ద్రోహులైన బీజేపీ నాయకులు అడ్డుకుని బీసీలకు వెన్నుపోటు పొడిచారని ఆయన ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ బిల్లులను రాష్ట్ర గవర్నర్ కు, కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్రపతికి పంపిస్తే బిల్లులను ఆమోదించకుండా కాలయాపన చేశారని ఆయన ధృజమెత్తారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించకుండా బీజేపీ నాయకులు ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు మద్దతు ఇచ్చి ఢిల్లీలో మాట మార్చింది బీజేపీ కాదా అని ఆయన ప్రశ్నించారు. బీజేపీ చేస్తున్న కుట్రలను గమనించి సర్పంచ్ ఎన్నికల్లో ఆ పార్టీ మద్దతుదారులను చిత్తుచిత్తుగా ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎప్పటికైనా తెలంగాణలో బీసీ రిజర్వేషన్లను సాధించేంది కాంగ్రెస్ పార్టీనే అని అయన ధీమా వ్యక్తం చేశారు. కొంతమంది గాంధీ కుటుంబం గురించి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, ప్రధాని పదవినే త్యాగం చేసిన గొప్ప చరిత్ర గాంధీ కుటుంబానికి ఉందని అన్నారు.

# ఆర్థిక సమస్యలతో మనస్పర్థలు

**భార్య బలవన్మరణంతో ఒంటరైన చిన్నారి**
ఆర్థిక ఇబ్బందులు దంపతుల మధ్య మనస్పర్థలకు దారితీయడంతో మాటామాటా పెరగడంతో క్షణికావేశానికి లోనైన భార్య ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. దీంతో వీరిద్దరి మూడున్నరేళ్ల బిడ్డ తల్లిలేని వాడయ్యాడు గొలుగొండ మండలం కొంగశింగికి చెందిన విశ్రాంత నేవీ ఉద్యోగి అరిట ప్రసాద్ (36) పదవీ విరమణ తరవాత వచ్చిన డబ్బు దాదాపు రూ. 20 లక్షలతో షేర్లు కొనుగోలు చేసి పూర్తిగా నష్టపోయాడు. పదిహేనేళ్లకు పైగా నేవీలో ఉద్యోగం చేసిన దాచుకున్న డబ్బు షేర్లలో కోల్పోవడంతోపాటు చేసిన అప్పులు తీర్చలేక ఊళ్లో అల్లరిపాలయ్యాడు. పదవీ విరమణ తరవాత అందిన సొమ్ముతో ఆనందంగా జీవిద్దామన్న తన మాట భర్త పెడచెవిన పెట్టడంతో భార్య భర్తని నిలదీసింది. ఇప్పటికే ఇల్లు గుల్లయిందని, భవిష్యత్తు అగమ్యగోచరమైందని.. ఎంత చెప్పినా మారేలా లేదని మనస్తాపానికి గురై భార్య లక్ష్మీపార్వతి (26) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో కుటుంబంలో విషాదం అలముకుంది. పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# కొండరెడ్ల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు

**పూసుగూడెం ను సందర్శించిన డేవిడ్ రాజ్**

**ప్రత్యేక శ్రద్ధతో విద్యా ను నేర్పిస్తాం**

కొత్తగూడెం నవంబర్ 28 తెలుగు వెలుగు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మారుమూల ప్రాంతాలలో నివసించే (పివిటిజి) కొండరెడ్ల కుటుంబాలను అభివృద్ధిలోకి తీసుకొని రావడానికి ఐటీడీఏ ప్రత్యేక చర్యలు తీసుకొని మీకు కావాల్సిన అన్ని వనరులు సమకూరుస్తున్నందున కొండరెడ్ల కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు.

శుక్రవారం నాడు దమ్మపేట మండలం పూసుకుంట గ్రామాన్ని ఆయన సందర్శించి కొండ రెడ్ల కుటుంబాలకు సరఫరా చేసిన సోలార్ లైట్లను, ఆయిల్ ఫామ్ క్షేత్రాలను పరిశీలించిన అనంతరం గ్రామస్తులతో ప్రత్యేక సమావేశమైన తర్వాత ఆయన మాట్లాడుతూ కొండ రెడ్ల కుటుంబాలకు జీవనోపాధి కోసం ఐటీడీఏ ద్వారా అందిస్తున్న అన్ని వనరులను కొండరెడ్ల గిరిజన కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని అలాగే ఆయిల్ ఫామ్ మొక్కలను జాగ్రత్తగా పెంచుకోవాలని, అందులో అంతర్ పంటలుగా కూరగాయలు పండ్లు ఫలాలకు



సంబంధించిన పంటలు వేసుకుని జీవనాధారం పెంపొందించుకోవాలని, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆరు ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయినందున వాటిని త్వరలో నిర్మాణం చేపడతామని, ఇద్దరు రైతులకు అందవలసిన మోటార్లు త్వరలోనే అందిస్తామని, పెండింగ్ లో ఉన్న రైతులకు డ్రిప్పును అమర్చే ప్రక్రియ సోమవారం నాటికి పూర్తి చేస్తామని అన్నారు.

అనంతరం పూసుకుంట గ్రామంలోని గిరిజన సంక్షేమ శాఖ జిపిఎస్ పాఠశాలను సందర్శించి గిరిజన చిన్నారుల విద్యను బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగినందున ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఉద్దీపకం వర్క్ బుక్ సంబంధించిన అంశాలు పిల్లలకు క్రమ పద్ధతిలో నేర్పించాలని అన్నారు. అనంతరం పిల్లల



చేత బోర్డుపై అక్షరమాల మరియు వారి యొక్క తల్లిదండ్రుల పేర్లు ఎలా రాయాలో పిల్లల చేత రాయించి పిల్లల అడిగిన ప్రతి పదాలను బోర్డుపై రాయడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కానీ కొందరు పిల్లలు ఇంగ్లీషులోని పదాలు అక్కడక్కడ తప్పులు రాస్తున్నారని అందుకు అక్షరమాలకు సంబంధించిన అక్షరాలు పిల్లలందరూ తప్పులు లేకుండా రాసేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పిల్లలకు నేర్పించాలని, ముఖ్యంగా చదువులో వెనుకబడ్డ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏపీ ఓ పవర్ వేణు మరియు ఇతర శాఖల సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జనరల్ స్థానాల్లో బీసీలు కైవసం

**- బీసీ పొలిటికల్ ఫ్రంట్ పిలుపు.**

ఈరోజు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఓ బీసీ మేలుకో నీ గ్రామాన్ని ఏలుకో అనే పేరుతో సమావేశం జరిగింది ఈ సమావేశంలో బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్ ,ఎస్ దుర్గయ్య గౌడ్ ,బోయ గోపి,మెట్టు ధన్ రాజ్, అంబాల నారాయణ గౌడ్,యెలికట్టే విజయ్ కుమార్ గౌడ్ ,బైర శేఖర్ వారు మాట్లాడుతూ..

జనరల్ స్థానాల్లో బీసీలు కైవసం చేసుకుని అగ్రకులాలను ఓడించాలని బీసీ పొలిటికల్ ఫ్రంట్ పిలుపునిచ్చారు 46 జీవోను తెచ్చి బీసీలను నయవంచన చేసిన రేవంత్ రెడ్డి సర్కార్ గత రెండు సంవత్సరాలుగా జీవోలు ,ఆర్డినెన్స్ ల పేరుతో కాలయాపన చేసి చివరకు 46వ జీవో పేరుతో బీసీలను మరోసారి వంచనా,మోసం చేశారు

తేనె పూసిన కత్తితో బీసీల గొంతు కోసాడు..

12,735 గ్రామపంచాయతీలో కేవలం 2176 గ్రామపంచాయతీలు బీసీలకు ఇచ్చి17 శాతానికి పరిమితం



చేసి బీసీలను గ్రామపంచాయతీలలో రాజకీయంగా సమాధి చేసే కుట్రలు చేసిన కాంగ్రెస్ ను గ్రామపంచాయతీలలో బొంద పెట్టాలని బీసీలకు పిలుపునిచ్చారు జనరల్ స్థానాలు పెంచి బీసీ స్థానాలను తగ్గించి అగ్రకులాలను పోటీ చేయించే కుట్రను కాంగ్రెస్ పార్టీ మానుకోవాలని హెచ్చరించారు ప్రతిబీసీ సర్పంచ్ ,వార్డ్ మెంబర్స్ ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీలతో కలిసి పోటీ చేసి అగ్రకులాలను చిత్తుచిత్తుగా ఓడించి బీసీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ,బిజెపి ,బిఆర్ఎస్ పార్టీలు బీసీల పట్ల వీరి నయావంచన వైఖరిని బట్ట బయలు చేయాలని పిలుపునిస్తున్నాం వారు అన్నారు 42% పేరుతో ఉన్న 23% రద్దుచేసి 17 శాతాన్ని కుదించి రెడ్డి రాజ్యస్థాపనకు పూనుకున్న రేవంత్ రెడ్డిని ఏ ఎన్నికల్లో



తిరగనియ్యమన్నారు..

జనరల్ స్థానంల్లో బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీలు పోటీ చేయాలని ఆయా స్థానాలను కైవసం చేసుకోవాలని ప్రజలను కోరుతున్నాం తక్షణమే కాంగ్రెస్ పార్టీలో బీసీ మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,ఎంపీలు,కార్పొరేషన్ చైర్మన్లు రాజీనామా చేసి బీసీ ఉద్యమంలోకి రావాలని పిలుపునిస్తున్నాం 80ఎంబీసీ కులాలు కనీసం వార్డు మెంబర్ కాకుండా చేసిన కాంగ్రెస్ పార్టీని కూకటివేళ్లతో పెకిలించాలన్నారు..

ఈ సమావేశంలో నాగభూషణం ,గోలి యాదగిరి రజక , కోయడ హర్షవర్ధన్ గౌడ్ ,కొంకిస సచిన్, సింగం నాగేశ్వర్ గౌడ్ ,చింతలబస్తీ అనిల్ ,బంటారం యాదగిరి ,గోల్నాక సత్తయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## సమాజంలోని కులపరమైన వివక్షనులిఅన్యాయాలను..

**రూపుమాపడానికి తన జీవితాన్ని..**

**దార పోసిన మహాత్ముడు జ్యోతిరావు పూలే...**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**ఘనంగా జోతిరావు పూలే వర్ధంతి**

తెలుగు వెలుగు నవంబర్ 27/షాద్ నగర్

శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ కార్యక్రమని ఉద్దేశించి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే భారతీయ సంఘసంస్కర్త ఆలోచనపరుడు, మరియు సామాజిక కార్యకర్త, ఆయన అంటరాని వారి విద్యా విధానంపై ఎంతో పోరాడి కుల వివక్షను రూపుమాపడానికి అనాగరిన వర్గాలలో ఆత్మస్థైర్యం నింపడానికి ఎంతో కృషి చేశారు.



సత్యశోధక్ అనే సంస్కరణ సమాజమే 1873 సెప్టెంబర్ 24 నా స్థాపించి దానిలో విద్య యొక్క ప్రాముఖ్యతను, కుల వ్యవస్థను రూపు మపడానికి,సాంఘిక సమానత్వం పై ఖచ్చితమైనటువంటి విధానాన్ని తీసుకున్నారు. మహిళలకు విద్యను నేర్పడానికి వారికి ప్రాముఖ్యతను ఇచ్చి,అంటరానితనాన్ని రూపుమాపడానికి పోరాడినటువంటి మహనీయుడు.

ప్రజలకు ఆధునిక విద్య యొక్క ప్రాముఖ్యతను తెలపడానికి ఎంతో పరితపించేవాడు.

బ్రిటిష్ వారు రాకముందు ఇక్కడ ఉన్నటువంటి ప్రజల యొక్క జీవన విధానం కుటుంబ పోషణకు సరిపడా



విధంగా ఉండేది. వారు వచ్చాక కుల వ్యవస్థ,కుల వృత్తుల వారికి ఎంతో భారంగా ఉండేది, బ్రిటిష్ ప్రభుత్వం దిగుమతి చేసినటువంటి వస్తువులు, కులవృత్తుల,వారికి జీవన విధానాలపై ఎంతో ప్రభావం చూపించింది. సాంప్రదాయక సాంఘిక వ్యవస్థ మీద తిరుగుబాటు చేసిన మొదటి వ్యక్తిగా, పూలే అన్ని చెపుకోవచ్చు అతను సత్యాన్వేషకుడిగా, ఆధునిక పాశ్చాత నాగరికత అనుసరిస్తున్నటువంటి వ్యక్తిగా, నమ్మకం సావిత్రిబాయి పూలేను ఈ దేశపు మొదటిపంతులమ్మగా చరిత్ర గుర్తించవచ్చు కార్యక్రమంలోప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు హాజరయ్యారు

# అప్పా జంక్షన్-మన్నెగూడ రహదారి విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే టిఆర్ఆర్

తెలుగు వెలుగు పూడూరు:నవంబర్ 28

అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు జాతీయ రహదారి విస్తరణ పనులను పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా రహదారి పనుల పురోగతిని సంబంధిత అధికారులతో సమీక్షించి,నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులను వేగవంతం చేయాలని సూచించారు.అనంతరం వారు మాట్లాడుతూ...ఈ రహదారి నిర్మాణంపై పర్యావరణ ప్రేమికులు గ్రీన్ ట్రిబ్యునల్లో వేసిన కేసును విరమింప చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా జోక్యం చేసుకుని ఆ బాధ్యతను నాపై ఉంచారు.ఈ ప్రాజెక్ట్ వేగంగా ముందుకు సాగేందుకు ఆయన అందిస్తున్న సహకారానికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు.



ఈ రహదారి నిర్మాణం గురించి ఎప్పటికప్పుడు నేషనల్ హైవే అధికారులతో,స్థానిక అధికారులతో మాట్లాడి పనులను వేగవంతం చేస్తున్నాను అని తెలిపారు. ప్రస్తుతం నాలుగు బ్యాచ్లుగా ఏర్పాట్లు చేసి రహదారి పనులు నిరంత రాయంగా కొన సాగుతున్నాయి.ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వాటిని నేను వ్యక్తిగతంగా పరిష్కరిస్తున్నాను. మొదట ఈ ప్రాజెక్ట్కు ఒక సంవత్సరం లేదా అంతకంటే ఎక్కువ సమయం పడుతుందని భావించినా, ఇప్పుడు ఏడాదిలోనే పూర్తిచేయాలనే లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం అని తెలిపారు.నా ప్రయత్నాల ద్వారా రోడ్డు విస్తరణ అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతున్నందుకు నాకు ఎంతో సంతోషంగా ఉంది అని తెలిపారు.

# ఘనంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ జన్మదిన వేడుకలు



తెలుగు వెలుగు /పరిగి:నవంబర్ 28

పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పరిగి పట్టణంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు.స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి ఆశీర్వచనలు అందించారు.స్థానిక నాయకులు కలిసి కేక్ కట్ చేసి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ వన్ అధ్యక్షులు పార్థసారధి పంతులు, పట్టన అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కుడుముల యాదయ్య, నాయకులు ఘనేమోని శ్రీనివాస్,ఎర్రగడ్డ పల్లి జగన్,ఎర్రగడ్డ పల్లి గోపాల్, రవి నాయక్,సవేరా అన్వర్,బి.మహిపాల్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



తెలుగు వెలుగు /పరిగి:నవంబర్ 28

పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పరిగి పట్టణంలో నాయకులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దోమ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గుడాటి.శ్రీకాంత్ రెడ్డి.

# ఘనంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



తెలుగు వెలుగు /పరిగి:నవంబర్ 28

పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పరిగి పట్టణంలో నాయకులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పరిగి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎండి. ఎజాస్.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో BRS అభ్యర్థులను గెలిపించాలి

**చౌడాపూర్ మండలం BRS పార్టీ యువ నాయకులు విక్కీ నాయక్**

తెలుగు వెలుగు /చౌడాపూర్/ నవంబర్28

స్థానిక సంస్థల ఎన్నికల్లో BRS పార్టీ నియమించే అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత పార్టీ నాయకులపై ,కార్యకర్తలపై ఉందని BRS పార్టీ చౌడాపూర్ మండల యువ నాయకులు విక్కీ నాయక్



అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నిక నేపథ్యంలో నాయకులు అన్ని విధాలుగా కృషి చేయాలని ఆయన దిశ నిర్దేశం చేశారు. గత BRS ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, ప్రజలకు వివరిస్తూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న, అవినీతి అరచకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఎక్కువ స్థానాల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థులు పూర్తిస్థాయిలో గెలుపొందేలా పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వంతో పనిచేయాలని కోరారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ తమ రెండేళ్లుగా పానలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు ,BRS పార్టీ నాయకులు ఐక్యంగా పనిచేసే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు కట్టుబడి ఉండాలన్నారు.

# అనవసరపు ఆరోపణలు చేస్తున్న హరీష్ రావు

- అడ్డగుంటపల్లిలో నీళ్లు అమ్ముకున్న చరిత్ర నీది
- కెసిఆర్ అల్లుడు కావడంతోనే మంత్రి పదవి
- స్వతంత్ర అభ్యర్థి చందర్ ఎందుకు మంత్రి కాలేదు
- కాంగ్రెస్ రామగుండం సీనియర్ నాయకులు దీటి బాలరాజు



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 28:** ఏదైతే ప్రభుత్వం పెద్ద పరిశ్రమలు మంజూరు చేస్తుందో అప్పుడే ఒక ప్రెస్ మీట్ పెట్టి అవినీతి జరిగింది అంటూ ఈ అగ్గిపెట్టె హరీష్ రావు చేస్తున్న అసత్యపు ఆరోపణలను ప్రజలు నమ్మకూడదని కాంగ్రెస్ రామగుండం సీనియర్ నాయకులు దీటి బాలరాజు అన్నారు. రామగుండం పట్టణంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముందుగా రామగుండం ప్రాంతానికి వన్ 800 మెగావాట్ల విద్యుత్తు ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే మక్కాన్సింగ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల రాష్ట్ర క్యాబినెట్లో ఎనిమిది వందల మెగావాట్ల పవర్ ప్లాంట్ కు టెండర్లను నిర్వహిస్తామని అందులో తక్కువగా కోర్టు వేసిన వారికి ఈ ప్రాజెక్టు అప్పగించడం జరుగుతుందని స్పష్టంగా తెలియజేసిన విషయం హరీష్ రావుకు అర్థం కాలేదా అని ఆయన ప్రశ్నించారు. ఈ టెండర్లలో ఎన్టిపిసి సంస్థ, జెన్కో సంస్థలు పాల్గొన్నట్లయితే ఏది తక్కువ కోడ్ చేస్తే ఆ సంస్థకు అప్పజెప్పడం జరుగుతుందని క్లియర్ గా చెప్పడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో పవర్ ప్రాజెక్టులు కావాలని కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో 1,00,000 దీపాల కార్యక్రమం చేసిన విషయాన్ని హరీష్ రావు మరిచిపోయారా అని ఆయన ప్రశ్నించారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా అప్పటి ఎమ్మెల్యే సత్యనారాయణకు ఫోన్ చేసి పవర్ ప్రాజెక్టు ఏర్పాటు సాధ్య అసాధ్యులపై అడగడం జరిగిందని దానికి నిజాయితీగా ఇక్కడ ప్రభుత్వ స్థలాలు లేవంటూ ఆయన సమాధానం ఇచ్చారని బాలరాజ్ గుర్తు చేశారు. బొగ్గు,నీరు దొరికే ప్రాంతంలో థర్మల్ పవర్ ప్రాజెక్టు నిర్మించాల్సి ఉండగా అప్పటి సిఎం కెసిఆర్, అప్పటి మంత్రి జగదీష్ రెడ్డికి అక్కడ ఎక్కువ మొత్తంలో భూములు ఉండడంతో ప్రాజెక్టును అక్కడికి బదలాయించడం జరిగిందన్నారు. ఏపీ జెన్కో ద్వారా 3.25 పైసలకు కరెంటు లభించే పరిస్థితి అప్పట్లో ఉండేదన్నారు. అప్పట్లో ఇలాంటి పరిశ్రమలు తేకుండా సొంత ప్రయోజనాలకు పాటుపడిన హరీష్ రావు విమర్శలు చేయడం సరి కాదన్నారు. కేవలం హరీష్ రావు అనే వ్యక్తి కెసిఆర్ కు మేనల్లుడు కావడంతోనే అతనికి మంత్రి పదవి లభించింది అన్నారు. అది కూడా వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే మంత్రి పదవి లభించిన విషయం ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమేనన్నారు. గోదావరిఖని పట్టణం పద్దగుంటపల్లిలో నీళ్లు అమ్ముకున్న చరిత్ర హరీష్ రావు అది కాదా అని ఆయన ప్రశ్నించారు. సుల్తానాబాద్ లో ఒక కళాశాలలో పని చేసిన విషయం హరీష్ రావు మరిచిపోయాడు అని ఆయన గుర్తు చేశారు. మేడిగడ్డ, పార్వతి లక్ష్మీ బ్యారేజీలను నిర్మించి ఎంతో అవినీతికి పాల్పడ్డారని కూడా ఆయన గుర్తు చేశారు. 800 మెగావాట్ల ప్రాజెక్టు ఏర్పాటుపై అనవసరపు ఆరోపణలు చేస్తున్న హరీష్ రావుకు తగిన గుణపాఠం ఈ ప్రాంత ప్రజలు చెప్పక తప్పదు అన్నారు. ప్రజా ప్రభుత్వ పాలన కొనసాగిస్తుందన్నారు. ఏ మాత్రం జ్ఞానం లేని హరీష్ రావు 50 వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని చెప్పడం సరికాదన్నారు.

# కౌశిక్ రెడ్డి ప్రవర్తనపై కాంగ్రెస్ నేతల ఆగ్రహం దిష్టిబొమ్మ దహనం



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 28**
కరీంనగర్ కలెక్టరేట్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై జమ్మికుంట ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.

టీపీసీసీ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయిని రవి మాట్లాడుతూ, "ఒక ప్రజా ప్రతినిధిగా ఉండి విచక్షణ కోల్పోయి మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. ముఖ్యమంత్రిపై అసభ్య పదజాలంతో విమర్శలు చేయడం అంగీకారయోగ్యం కాదు" అని తీవ్రంగా మండిపడ్డారు.

కౌశిక్ రెడ్డి పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్‌కి వెళ్లి సీఐకు సాయిని రవి ఫిర్యాదు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న, వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, గూడెపు సారంగపని, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక, శివకుమార్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు గడ్డం దీక్షిత్, మనుపటి సూర్య, రాజేశ్వర్ రావు, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కుమ్మరి శ్యామ్, గంగరపు మహేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పంజల అజయ్ గౌడ్, సీనియర్ నాయకులు ఆడెపు కిరణ్, కుతడి తిరుపతి, సుమన్, విన్ను తదితరులు పాల్గొన్నారు.

# ఖని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం






**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 28:**
గోదావరిఖని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం క్లబ్ ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కరీంనగర్ మెడ్ కవర్ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఐజేయూ అనుబంధ టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎం.వంశీ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా, పలువురు సీనియర్ జర్నలిస్టులతో కలిసి వంశీ, పూదరి కుమార్ మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రతి ఒక్కరు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆధునిక సమాజంలో అనేక రకాల వ్యాధులు మానవ జీవితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని అన్నారు. ప్రధానంగా గుండె సంబంధిత వ్యాధులతో అకాల మరణం పొందుతున్న వారి సంఖ్య అధికమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక ఒత్తిళ్ల మధ్య వృత్తిని కొనసాగించే జర్నలిస్టులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆరోగ్యాలను నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. క్లబ్ విజ్ఞప్తి మేరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన మెడికవర్ హాస్పిటల్ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

అనంతరం, శిబిరానికి హాజరైన సుమారు 150 మంది జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు.

వివిధ విభాగాలకు చెందిన మెడికవర్ హాస్పిటల్ వైద్యులు టెస్ట్ రిపోర్టులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రెస్ క్లబ్ ప్రధానకార్యదర్శి పందిళ్ళ శ్యాంసుందర్ అధ్యక్షతన జరిగిన శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి గడ్డం శ్యాం కుమార్, సీనియర్ జర్నలిస్టులు అల్లంకి లచ్చయ్య, కోల లక్ష్మణ్, దయానంద్ గాంధీ, చంద్రశేఖర్, పాలకుర్తి విజయ్ కుమార్, మ్యాజిక్ రాజా, కేఎస్ వాసు, బొల్లం మధుబాబు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు బైరం సతీష్, మామిడి సత్యనారాయణ, రాజ్ కుమార్, జియో శ్రీనివాస్, సురభి శ్రీధర్, శంకర్, ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్ తదితరులతో పాటు అధిక సంఖ్యలో జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బీ.సీలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ కు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి
- రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 28:**
బీ.సీలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి స్దానిక సంస్దల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని, బీ.సీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి డిక్లరేషన్ సభలో బీసీలకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. అసెంబ్లీ తీర్మానాలతోనూ బిసీ రిజర్వేషన్ సాధ్యం కాదని రెవంత్ సర్కార్ కు తెలసని ప్రాజ్యాంగ సవరణ ద్వారానే బీసీలకు న్యాయం జరుగుతది అనేది వాస్తవం ఇది అక్షర సత్యం అన్నారు. బిజెపికి కాంగ్రెస్ పార్టీ రాబోవు ఎన్నికల్లో తగిన బుద్ధి చేప్పాలన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త పనిచేయాలని మోసపూరిత కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ప్రజలంతా బుద్ధి చెప్పాలన్నారు. ఎన్నికల్లో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోలేక పోయిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఓట్ల కోసం మీ వద్దకు వస్తె ఫెన్షన్ 4 వేలు, కల్యాణలక్ష్మి తులం బంగారం, మహిళా విద్యార్థినులకు స్కూటీలు,రైతు బంధు, రైతు బీమా ఏదని నిలదీయాలని సూచించారు. ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ పార్టీకి ప్రజల తిరస్కరణ తధ్యమని, బీఆర్ఎస్ విజయడంఖ మ్రోగించనుందని వెల్లడించారు. రామగుండం నియోజకవర్గంలో ఉన్న 27 గ్రామపంచాయిలకు బీఆర్ఎస్ పార్టీ నుండి ప్రతి గ్రామానికి ఇంచార్జీలను, కోఆర్డినేటర్ లను ప్రకటించుకోవడం జరిగిందన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపు కోసం అందరూ కలసి కట్టుగా పనిచేయాలని కోరారు. అంతకుముందు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శ్రేణులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మహనీయుల స్ఫూర్తిని నేటి తరానికి తెలియపరుస్తూ, వారి ఆశయాల కృషికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఆముల నారాయణ, గోపు అయిలయ్య యాదవ్, బోడ్డు రవీందర్, కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణ వేణీ, గాధం విజయ, బాదె అంజలి, పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, మేడి సదానందం, కాల్వ శ్రీనివాస్, మేతుకు దేవరాజ్, నూతి తిరుపతి, బుర్ర శంకర్, పిల్లి రమేష్, సట్టు శ్రీనివాస్, బస్వరాజ్ గంగరాజు, తోకల రమేష్, గుర్రం పద్మ, ఇరుగురాళ్ల శ్రావన్, కోడి రామకృష్ణ, కీరన్ జీ చింటూ, అవునూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావ్ పూలే జీవితం అందరికీ ఆదర్శమనియం

**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 28**



హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం ఆయన 136వ వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ సివిల్ హాస్పిటల్ ముందున్న ప్రధాన చౌరస్తాలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూవిద్య ప్రతి ఒక్కరి సమాన హక్కని మొదటగా నినదించిన మహెూన్నతుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే అని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన ఆయన పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. పూలే ఆశయాలను అనుసరిస్తూ హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రతి విద్యార్థికి ప్రభుత్వం అందించే నాణ్యమైన విద్య చేరేలా కృషి చేస్తామని తెలిపారు. ఇటీవల విడుదలైన రూ.15 కోట్ల అభివృద్ధి నిధుల్లో భాగంగా హుజురాబాద్ పట్టణంలోని నాలుగు ప్రధాన జంక్షన్ల అభివృద్ధి కోసం రూ.1 కోటి 30 లక్షలు కేటాయించినట్లు పేర్కొన్నారు. అందులో ఒక సర్కిల్‌కు జ్యోతిరావ్ బా పూలే పేరు పెడతామని తెలిపారు. కార్యక్రమంలో పూలే అభిమానులు, పలు సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి గా సాన కిషన్

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 28**



రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు సదానందం గౌడ్, జుట్టు గజేందర్ సంయుక్తంగా కరీంనగర్‌కు చెందిన సాన కిషన్ ను రాష్ట్ర సంఘం అదనపు ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

సంఘ కార్యకలాపాల పటిష్టీకరణలో ఆయన అనుభవం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పిన్నింటి తిరుపతి రావు, కోట శ్యామ్‌కుమార్, సీనియర్ నాయకులు, సాన కిషన్ నియామకంపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయిలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆయన సేవలు మరింత దోహదం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కాలువ మరమ్మతులు చేపట్టండి

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని, నవంబర్ 28 :**



కన్నాల ప్రాజెక్టు కింద బన్నచెరువు, శిలసముద్రం, అయ్యగారి చెరువు అయ్యగారి చెరువులకు నీరు వచ్చే కాలువ మరమ్మతులను వెంటనే చేపట్టాలని రైతులు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. మంథని మండలం మల్లేపల్లి, కన్నాల నుండి మంథని వరకు సుమారు 1800 ఎకరాల వరి పంట సాగు అవుతుందని, గత రెండు సంవత్సరాల నుండి కన్నాల ప్రాజెక్టు కాలువ పూడిక తీయకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు ఈ విషయంపై ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాలువ మరమ్మతులతో పాటు రైతులకు రహదారి సౌకర్యం కల్పించాలని రైతుల కోరుతున్నారు. పంటకు మందు బస్తాలు ఎరువులు తీసుకెళ్లడానికి రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నట్లు రైతుల పిల్లి సత్తయ్య, ఐలి నరసయ్య, నరేడ్ల బుచ్చన్న, ఉప్పల శ్రీనివాస్, కొమిరెడ్డి శ్రీనివాస్, కొత్త వెంకన్న, మేదరి వెంకన్న, గాజుల బానయ్య, మిట్ట బాలయ్య, కామ నరసయ్య, చంద్రయ్య, ఉప్పల రామయ్య, కొత్త బాలయ్య, తాటి తిరుపతి, కిష్టయ్య, బిరుదు మల్లయ్య, శ్రీనివాసులు కోరారు.

# భూమిని ఆక్రమిస్తున్న వారిపై చర్య తీసుకోవాలి

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని, నవంబర్ 28:**




మంథని మండలం వెంకటాపూర్ గ్రామంలో భూమిని అక్రమంగా సాగు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బాధితురాలు రామిడి పద్మ పేర్కొన్నారు. శుక్రవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వెంకటాపూర్ గ్రామస్తులు శనిగల శ్రీనివాస్, పాలమాకుల నరసింహారెడ్డి, బండారి సంపత్, తిరుపతిరెడ్డి లు అక్రమంగా తమ వ్యవసాయ భూమిని సాగు చేస్తూ తనపై హత్యాయత్నం చేశారని ఆమె ఆరోపించారు ఈ విషయంపై గతంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని మళ్లీ ఈరోజు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని. కోర్టులో సైతం ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకున్నప్పటికీ పోలీసులు పట్టించుకోవడంలేదని ఆమె ఆరాపించారు. భూమిని ఆక్రమించుకున్న అక్రమ మార్కులకు పోలీసులు సహకారం అందిస్తున్నారని ఆరోపించారు. నా పొలంలో అక్రమంగా ప్రవేశించి వరి పంటను హార్వెస్టింగ్ మిషన్ తో ధ్వంసం చేశారని సంపత్ నరసింహరెడ్డి ల సహకారంతో పండిన ధాన్యాన్ని కోయించి ఎత్తుకెళ్లారని ఆమె ఆరోపించారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరారు.

తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం నవంబర్ 29 2025

# కెసిఆర్,కేటీఆర్ ను విమర్శించే స్థాయి ఆది శ్రీనివాస్ కు లేదు

- బిఆర్ఎస్ లో పదవులు అనుభవించిన వారు మాట్లాడడం సిగ్గుచేటు..
- బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
కెసిఆర్,కేటిఆర్ ను విమర్శించే స్థాయి వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లేదని, గురువారం స్థానిక కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులపై వీధి రౌడీల్లా మాట్లాడారని వారి మాటలను ఖండిస్తున్నామని బిఆర్ఎస్ యూత్ నాయకులు పోతు అనీల్, మంతె సందీప్ సయ్యద్ ఉమర్, ఆంజత్ పాషా,రాకేష్ అన్నారు. శుక్రవారం చల్మెడ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ చోటా మోటా నాయకులు ప్రజా క్షేత్రంలో కౌన్సిలర్లుగా గెలవలేని వారు కూడా కెసిఆర్, కేటీఆర్ తో పాటు స్థానిక బిఆర్ఎస్ నాయకులను విమర్శిస్తున్నారని, పదేళ్లు బిఆర్ఎస్ పార్టీ ద్వారా లబ్ధి పొంది, పదవులు అనుభవించిన వారు విమర్శిస్తుంటే ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి రఫీ, మేడిపల్లి రాజు, సుంకపాక దేవయ్య పాల్గొన్నారు.

# ఆర్ఓ కేంద్రాలు, ఎస్ఎస్టీ చెక్ పోస్ట్ తనిఖీ చేసిన ఎన్నికల సాధారణ పరిశీలకులు



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పలు ఆర్ఓ కేంద్రాలు, ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ ను జిల్లా సాధారణ పరిశీలకులు రవి కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లి, వట్టెముల, ఆర్ఓ కేంద్రాలు, ఫాజుల్ నగర్ ఎస్ఎస్ టీ, రుద్రంగి ఆర్ఓ, ఎస్ఎస్ టీ చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు. ఆయా ఆర్ఓ కేంద్రాల్లో నామినేషన్లు, హెల్ప్ డెస్క్ ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ ల్లో రికార్డ్స్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు భారతి, ఎంపీడీఓ లు నటరాజ్, శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

# కేటీఆర్ చిత్రపటానికి ఆటో కార్మికుల పాలాభిషేకం

**- 5 లక్షల ఉచిత ప్రమాద బీమా ప్రకటించడం పై హర్షం**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్నటువంటి ఆటో కార్మికులకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ 5 లక్షల ఉచిత ప్రమాద బీమా కల్పిస్తున్నట్లు ప్రకటించడంపై వేములవాడ ఆటో కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం తిప్పాపూర్ బస్టాండ్ వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహం ముందు ఆటో యూనియన్ నాయకులు సయ్యద్ ఉమర్ ఆధ్వర్యంలో కార్మికులు కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ మహాలక్ష్మి ఉచిత బస్సు వల్ల ఇప్పటివరకు 200 మంది ఆటో డ్రైవర్లు ఉపాధి లేక ఆత్మహత్యలు చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ మేనిఫెస్టోలో ప్రతినెల 1000 రూపాయలు చొప్పున ఆటో డ్రైవర్లకు జీవన భృతి ఇస్తామని చెప్పి మాట తప్పిందని విమర్శించారు. ఒక్కొక్క ఆటో డ్రైవర్ కి 24 వేల రూపాయలు రేవంత్ సర్కార్ బాకీ ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మారం కుమార్, నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, జోగిని శంకర్, అంజద్ పాషా,మహ్మద్ రఫీ,ఎండి వకీల్, మేడిపల్లి రాజు, బోజ్జ సుకుమార్, ఎంఎ జావీద్, మిఠాయి శంకరయ్య, బోడిగే దుర్గయ్య, పెంట రాజేష్ ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన 20 మంది యువకులు



**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని నవంబర్ 28:**
మహాముత్తారం మండలం వజినపల్లి గ్రామానికి చెందిన యువకులు సుమారు 20 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు మంథని పట్టణంలోనీ రాజగృహ లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వారికి బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచార ఖర్చులు పకడ్బందీగా నమోదు చేయాలి

- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్





**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం కోసం అభ్యర్థులు చేసే ఖర్చును పకడ్బందీగా నమోదు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యులు ప్రచారంలో భాగంగా చేసే వ్యయం వివరాల నమోదు పై శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సహాయ వ్యయ పరిశీలకులకు (ఏ. ఈ. ఓ)లకు శిక్షణ ఇవ్వగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్, నోడల్ అధికారి శేషాద్రి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో వ్యయ పర్యవేక్షణ ఎంతో ముఖ్యమని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఖర్చు విషయమై రిజిస్టర్లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి సర్పంచ్, వార్డు సభ్యులు ఈ ఎన్నికల వ్యయం కోసం ప్రత్యేక బ్యాంక్ ఖాతా ఓపెన్ చేయాలని, 5 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి వ్యయ పరిమితి రూ. 2,50,000 అని, 5 వేల కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి వ్యయ పరిమితి రూ.1,50,000 అని వెల్లడించారు. అలాగే 5 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీ వార్డు అభ్యర్థి వ్యయ పరిమితి రూ. 50,000 అని, 5 వేల కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీ వార్డు అభ్యర్థి వ్యయ పరిమితి రూ.30,000 అని తెలిపారు. రూ. 50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకువెళ్ళవద్దని వెల్లడించారు. ప్రతి అభ్యర్థికి సంబంధించిన రిజిస్టర్ నిర్వహించాలని ఆదేశించారు. ఈ శిక్షణలో డీపీఓ షరీఫుద్దిన్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బీసీల కళ్లలో మట్టి కొట్టింది

- డ్రామాలు ఆడి మొండిచేయి – బీసీ వర్గాల్లో ఆగ్రహం
- హుజురాబాద్‌లో మా అభ్యర్థులన్నీ గెలుస్తారు

**తెలుగు వెలుగు ప్రతినిధి కమలాపూర్, నవంబర్ 28.**
కమలాపూర్ మండల కేంద్రంలోని తన నివాసంలో గ్రామపంచాయితీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, స్థానిక నాయకులతో సమావేశమైన హుజురాబాద్ ఎంపీ ఈటల రాజేందర్, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ఏర్పాట్లలో నిర్లక్ష్యం, బీసీ రిజర్వేషన్లలో అన్యాయం, గ్రామపంచాయితీల పట్ల ప్రభుత్వ వైఖరిపై ఆయన మీడియాతో మాట్లాడారు.

**ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ**

“కాంగ్రెస్ పార్టీ బీసీల కళ్లలో మట్టి కొట్టింది. రెండేళ్లుగా డ్రామాలు ఆడి మొండిచేయి చూపించింది.”
“కామారెడ్డి డిక్లరేషన్‌లో 42% రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి చివరకు కొన్ని జిల్లాల్లో 17%, మరికొన్ని జిల్లాల్లో 21% మాత్రమే ఇచ్చారు.”
“సర్వర్లు పని చేయడం లేదని కావాల్సిన సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఎన్నికల ప్రక్రియను క్లిష్టతరం చేస్తున్నారు.”
“రెండేళ్ల నిరీక్షణ తర్వాత బీసీ వర్గాలు కాంగ్రెస్ పార్టీకి బొంద పెట్టడానికి సిద్ధమవుతున్నాయి.”





గ్రామాల్లో సర్పంచులకు బిల్లులు ఇవ్వకపోవడం, వచ్చిన నిధులను ఖర్చు చేయకపోవడం, పలువురు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి రావడం తీవ్ర వైఫల్యమని ఈటల విమర్శించారు. “రేపే నామినేషన్ చివరి రోజు… చాలా ఊర్లలో బతిలాడి నామినేషన్లు వేయించాల్సి వస్తుంది” అని ఆవేదన వ్యక్తం చేశారు.

**హుజురాబాద్‌లో బీజేపీ గెలుపు ఖాయం : ఈటల**
“హుజురాబాద్‌లో 107 గ్రామపంచాయితీలు ఉన్నాయి. 25 ఏళ్లుగా అన్ని స్థానిక ఎన్నికల్లో మేమే గెలుపొందుతున్నాం.”
“వార్డు, సర్పంచ్, ఎంపీటీసీ గెలవకుండా ఏమ్మెల్యే గెలవడం అసాధ్యం. ప్రజలతో నేరుగా సంబంధం గ్రామాల్లోనే ఉంటుంది.”
“ఈసారి కూడా మా అభ్యర్థులందరినీ గెలిపించుకోవడం ఖాయం.”
రేపు నామినేషన్ల చివరి రోజు కావడంతో, విత్‌డ్రా తర్వాత గ్రామాల్లో ప్రజలకు స్వయంగా అప్పీల్ చేస్తానని ఆయన తెలిపారు. “నా గెలుపులో కీలకపాత్ర పోషించిన వారిని గెలిపించడం నా బాధ్యత” అని పేర్కొన్నారు.కేంద్ర నిధుల ద్వారానే గ్రామాభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వంపై విరుచుకుపడిన ఈటలు
“కాంగ్రెస్, బి ఆర్ ఎస్ రెండూ రెండే.”
“గ్రామపంచాయితీలకు రాష్ట్ర ప్రభుత్వ నిధులు లేవు%% కేంద్రం నిధులే దిక్కు.”
“గ్రామంలో బల్బులు వెలిగాలన్నా, సిమెంట్ రోడ్లు, మోరీలు, అంగన్వాడీ బిల్లులు, జీతాలుఅన్నీ కేంద్ర నిధుల వల్లే సాధ్యం.”
అందుకే గ్రామాభివృద్ధికి బీజేపీకి ఓటు వేయాలని హుజురాబాద్ ప్రజలకు ఇవేంటని విజ్ఞప్తి చేశారు.
ఈటల రాజేందర్

# కుటుంబ నియంత్రణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి - డాక్టర్ చందు

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 28**
తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నవంబర్ 21 నుంచి డిసెంబర్ 4 వరకు నాన్‌స్కాల్పెల్ వేసెక్టమీ (ఎన్ ఎస్ వి) పక్షోత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కుటుంబ నియంత్రణ శిబిరాలు ప్రారంభమయ్యాయి.జమ్మికుంటలో నిర్వహిస్తున్న ఎన్ ఎస్ వి శిబిరాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ చందు హుజురాబాద్ ఈరోజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోత, కుట్లులు అవసరం లేని నాన్‌స్కాల్పెల్ వేసెక్టమీ ( ఎన్ ఎస్ వి) అత్యంత సురక్షితమైన శాశ్వత కుటుంబ



నియంత్రణ పద్ధతి అని తెలిపారు. ఆపరేషన్‌కు వచ్చిన వారికి విధానం గురించి అవగాహన కల్పించడంతో పాటు ఆపరేషన్ అనంతరం పాటించాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇచ్చారు. శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతుల ప్రచారంలో పురుషులు ముందుండాలని పిలుపునిచ్చారు.
అర్హులైన పురుషులు నవంబర్ 29, డిసెంబర్ 1 తేదీలలో జమ్మికుంట ప్రభుత్వ సివిల్ హాస్పిటల్‌లో, డిసెంబర్ 2 మరియు 4 తేదీలలో హుజురాబాద్ ఏరియా హాస్పిటల్‌లో ఎన్ ఎస్ వి ఆపరేషన్ చేసుకోవచ్చని డాక్టర్ చందు వెల్లడించారు. ఈ శిబిరాలను అర్హులైన వారు తప్పక సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
కార్యక్రమంలో సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ సదానందం, హెల్త్ అసిస్టెంట్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కౌడిపల్లి మండల కేంద్ర కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా చంద్రం కృష్ణ గౌడ్

- గెలిస్తే కౌడిపల్లి గ్రామ పంచాయతీ రూపురేఖలని మార్చేస్తా...!!!!

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 28**
మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రానికి చెందిన చంద్రం కృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉండాలని తన శ్రేయోభిలాషులు కోరుతున్నారు తానురాజకీయంలో 20 సంవత్సరాల అనుభవం కలిగిన ఒక గొప్ప రాజకీయ వ్యక్తి. అనికౌడిపల్లి మండలంలోని గ్రామ ప్రజల సమస్యల కోసం. నిరంతరం కృషి చేసి వారికి ఆర్థిక సహాయ సహకారాలు అందించి వారికి అండగా అన్నా ఒక అభ్యున్నత వ్యక్తి యంగ్ అండ్ డైనమిక్ పొలిటికల్ లీడర్ కమింగ్ సూన్ సమస్యలను చూసి పారిపోయేవాడు కాకుండా ఆ సమస్యల నుంచి బయట పడేసి తన హక్కునా చేర్చుకునేవారు కావాలి.. అలాంటి అభ్యున్నత సంస్కారం కలిగిన మన చంద్రం కృష్ణ గౌడ్ కు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరుకుంటూ కౌడిపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం మనమందరం కృషి చేద్దాం తన శ్రేయోభిలాషులు తెలిపారు తెలుగు వెలుగు ప్రతినిధి చంద్రం కృష్ణ గౌడ్ చరవాణి ద్వారా మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికల్లో తాను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తాను బరిలో ఉండడానికి ఎటువంటి వెనుకంజ వేలనని మెదక్ జిల్లా గ్రంధాలయ శాఖ అధ్యక్షులు సుహాసిని రెడ్డి నర్సాపూర్ నియోజకవర్గ టిపిసిసి ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి నర్సాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అండ దండలతో తాను కౌడిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థిగా తాను బరిలో ఉంటే కౌడిపల్లి గ్రామపంచాయతీ ఓటర్ల దైవ దీవెనలతో తనను సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే కౌడిపల్లి గ్రామపంచాయతీ నీ ఎంతో అభివృద్ధి చేస్తానని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన ఉన్నంతవరకు తాను ప్రజల కోసం ఎన్నో సదుపాయాలను సమకూర్చే విధంగానే ప్రయత్నం చేస్తానని కౌడిపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం తాను ఎల్లవేళలా కృషి చేయడమే తన కర్తవ్యం గా భావిస్తానని రానున్న స్థానిక సమస్త సర్పంచ్ ఎన్నికలలో అతన్ని గెలిపించుకొని ప్రయత్నం చేయాలని కౌడిపల్లి గ్రామపంచాయతీ ఓటర్లను వేడుకోవడం జరుగుతుందని కౌడిపల్లి మండల కేంద్రంలోని ఎన్నో అభివృద్ధి పనులు గత



పరిపాలన టిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేదని ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలోనైనా కౌడిపల్లి గ్రామపంచాయతీని అభివృద్ధి చేసే అవకాశాన్ని తనకు కల్పించాలని కౌడిపల్లి ఓటర్ల ను వేడుకోవడం జరుగుతుందని నేటి పరిపాలనలో రాజకీయం చేయడం అష్ట కష్టాలతో కూడుకున్నటువంటి ప్రమేయమేనని ఇలాంటి పరిస్థితుల్లో తాను ఒక అవకాశాన్ని ఇస్తే కౌడిపల్లి గ్రామపంచాయతీ గ్రామాన్ని తన వంతు అభివృద్ధి చేసే దిశలోనే పనిచేస్తానని ఆయన తెలియజేశారు గత ప్రభుత్వ పరిపాలిక పాలన రాజకీయ నాయకుల వలన కౌడిపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి దశలో లేదని తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ఇందిరమ్మ పరిపాలన సాగుతుందని నిరుపేదలకు ఇల్లు లేని వారికి ఇండ్లను నిరుద్యోగులకు ఉద్యోగాలను గ్రామంలోని పరిశుద్ధ సౌకర్యాన్ని గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్నా తాను ముందు ఉండి సమస్యలను పరిష్కరిస్తానని ఆయన తెలియజేశారు

# ప్రతి బీసీ బిడ్డ పూలే చరిత్రను అర్థం చేసుకోవాలే...

- మహనీయులను విస్మరిస్తున్న కాంగ్రెస్ పాలకులు
- రాజ్యాంగం అనుసరించాలనే పోరాటం చేస్తున్నం
- కాంగ్రెస్సోళ్లు ఒక్కరినే పూజిస్తరు...వాళ్ల గురించే చెప్తరు
- మహనీయుల చరిత్ర తెలుసుకుంటేనే భవిష్యత్తు బాగుంటది
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని నవంబర్ 28**
మహాత్మా జ్యోతిరావు పూలే చరిత్రను ప్రతి బీసీ బిడ్డ అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు,. జ్యోతీరావు పూలే వర్థంతి సందర్భంగా మంథనిలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేండ్లైనా అత్యధిక శాతం బీసీలకు పూలే అంటే తెలియకపోవడం బాధాకరమని అన్నారు. ఎస్సీ సామాజికవర్గానికి అంబేద్కర్ అర్థం అయిండు కానీ బీసీ వర్గాలకు పూలే అర్థం కాలేదన్నారు. నాటి నుంచి నేటి వరకు మహనీయులను వాడుకుని అధికారంలోకి వస్తున్న కాంగ్రెస్ పాలకులు అటు తర్వాత వారిని విస్మరిస్తున్నారని వివరించారు. ఇప్పటికి బీసీలకు 42శాతం రిజర్వేషన్ అని చెప్పి కేవలం 17శాతం మాత్రమే అమలు చేశారని, ఇదే కాంగ్రెస్ నైజం అని గమనించాలని, ఇదే విషయాన్ని ఆనాడు పూలే చెప్పారన్నారు. రాముడు కృష్ణుడి చరిత్ర తాల పత్ర గ్రంథాల్లో రాసి ఉందని పురోహితులు చెప్తే మనకు తెలుస్తుందని, కానీ ఆనాడు పరిపాలించిన బ్రిటిష్ పరిపాలన అనంతరం వచ్చిన రాజ్యాంగంలో పూలే చరత్ర ఉందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. అప్పటి చరిత్రనే పూలే చరిత్ర ఉందని కానీ ఇప్పటి వరకు మనం అర్థం చేసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సాంకేతిక పరిజ్ఞానంపెరిగిన తరుణంలో యూట్యూబ్‌పెన్ చేస్తే అన్ని విషయాలను తెలుసుకోవచ్చని ఆయన వివరించారు. తన పుట్టుక గురించి ఎవరికి తెలియకపోయినా తన చావు మాత్రం గొప్పగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగం అనుసరించే అన్ని అమలు చేయాలన్నదే తన పోరాటం అని ఆయన తెలిపారు. తాను ఎమ్మెల్యే కాక ముందు నుంచే మహనీయుల చరిత్రను చాటి చెప్తున్నామని, 2016లో ఇక్కడ పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పదేండ్లకే రిజర్వేషన్‌లు ఉండాలని రాజ్యాంగంలో పోందుపరిస్తే ఇరువై ఎండ్లు పెంచుకోవాలని చూస్తున్నారని అన్నారు.ఒకరు ఎదిగితే మరో పదిమందిని పైకి తీసుకురావాలని చూడాలే తప్ప, కేవలం మనమే ఎదుగాలని చూడద్దని ఆయన సూచించారు.ఒక కవి, ఒక సైంటిస్టు, ఒక డాక్టర్, ఫిలాసఫర్ కలిస్తె జ్యోతిరావుపూలే అని అంత గొప్ప మహనీయుడని ఆయన అభివర్ణించారు, ఆనాడే వ్యవసాయం,చదువు మట్టి గురించి గొప్పగా ఆలోచన చేశారన్నారు, ఆనాడు బ్రాహ్మణులు నడిపిన పత్రికల్లో సైతం పూలే ఆలోచనలను రాశారని, అంత గొప్ప మహనీయుడి గురించి మనం అర్థం చేసుకోకపోవడం బాధాకరమని ఆయన అన్నారు.చదువు సంస్కారం భవిష్యత్ కోసమేనని చెప్పిన మహనీయుడని వివరించారు. వర్షాధారిత పంటలతో ప్రమాదం అని, చెరువులు, కుంటలు బావులు తవ్వడంతో పాటు గుట్టలపై చెక్‌డ్యాంలు నిర్మించుకోవాలని చెప్పాడని ఆయన గుర్తు చేశారు. ఓపెన్ కాస్ట్ సందర్శనలో బాల గోపాల్ సైతం పూలే మాటలనే గుర్తు చేశారన్నారు. మహనీయులను అర్థం చేసుకుంటేనే భవిష్యత్ బాగుంటుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్సోళ్లు కేవలం ఒక్కరినే పూజిస్తారని, వారి గురించే చెప్తరని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికి తాను ప్రతి రోజు మహనీయుల గురించే ఆలోచన చేస్తానని, పూలే చరిత్రలోని 65 అధ్యాయాల్లో 45 అధ్యాయాలు విన్నానని తెలిపారు. పూలే, అంబేద్కర్‌లను అర్థం చేసుకుని రేపటి తరాలకు చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కాంగ్రెస్ నాయకులకు తనను ద్వేషిస్తారని, ఆనీ ఎందుకు ద్వేషిస్తున్నారో తెలియని, అలాగే తమ నాయకుడిని పొగుతారని, ఎందుకు పొగుడుతున్నారో తెలియని పరిస్థితి ఇక్కడ నెలకొందన్నారు. భవిష్యత్ గురించి గొప్పగా ఆలోచన చేసిన మహాత్మా జ్యోతిరావుపూలే, రాజ్యాంగం అందించిన అంబేద్కర్‌ల చరిత్ర తెలుసుకుని వారిని అర్థం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం జ్యోతిరావు సావిత్రీబాయి పూలే చిత్రపటాలను పలువురికి అందజేశారు.

# ఆల్ఫోర్స్ టైని టాట్స్ లో వండర్ వరల్డ్ ఫెస్ట్.





**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 28**
వావిలాల పల్లి లోని ఆల్ఫో ర్స్ టైనీ టాట్స్ ప్రీ ప్రైమరీ బ్లాకులో వండర్ వరల్డ్ ఫెస్ట్ నిర్వహించబడినది. ముఖ్యఅతిథిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి విచ్చేసి విద్యార్థులకు తమ అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ ఫెస్టిను మూడు విభాగాలుగా వర్ణించడం జరిగింది. మొదటిది విఎన్ఆర్ ఎయిర్ లైన్స్, రెండవది ఆల్ ఫోర్స్ ఫైర్ లెస్ ,రెస్టారెంట్ మూడోది కమ్యూనిటీ హెల్పర్స్ ఈ విషయాలపై డాక్టర్ వి నరేందర్ రెడ్డి చక్కటి వివరణ ఇచ్చారు .విద్యార్థులకు ఏర్పోర్ట్ అంటే , ఎయిర్ లైన్స్ అంటే ఏమిటో చక్కగా వివరించారు. విద్యార్థులకు జంక్ ఫుడ్ తినడం వలన వచ్చే వ్యాధుల గురించి తెలియజేశారు. జంక్ ఫుడ్ తినడం మానేయాలని చెప్పారు .

కమ్యూనిటీ హెల్పర్స్ గురించి అనగా డాక్టర్లు,రైతులు,టీచర్లు, సైనికులు , ఇతరుల యొక్క ప్రాముఖ్యతను వర్ణించారు. వారు తమ అమూల్యమైన సేవలతో సమాజానికి ఎంతో తోడ్పడుతున్నారనీ,విద్యార్థులు చాలా చక్కగా తమ విభాగాలలో నైపుణ ప్రదర్శించారు .వారిలో ఉన్న సృజనాత్మకతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రిన్సిపల్ , టీచర్లు పాల్గొన్నారు.

# జిల్లెల్ల చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ మహేష్ బి.గితే





**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
గ్రామపంచాయతి ఎన్నికల సందర్భంగా తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెల్ల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆకస్మిక తనిఖీ చేసి, వాహన తనిఖీలు చేసి నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు,ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు, వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళు తున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎస్పీ వెంట సి.ఐ మొగిలి,చెక్ పోస్ట్ సిబ్బంది ఉన్నారు.

# జర్నలిస్టుల మహా ధర్నాను విజయవంతం చేయాలి

- జర్నలిస్టులపై ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి సరికాదు
-అందోల్ తాలూకా ఉపాధ్యక్షులు డాకూరి రాజేష్



**తెలుగు వెలుగు, అందోలు ప్రతినిధి:**
జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో వచ్చేనెల డిసెంబర్ 3న హైదరాబాద్ లో తలపెట్టిన మహా ధర్నాను విజయవంతం చేయాలని వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టియూడబ్ల్యూజే) అందోల్ తాలూకా కోశాధికారి
గొర్లకాడి కుమార్, ఉపాధ్యక్షులు డాకూరి రాజేష్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు రెగ్యులర్ గా ఇవ్వాల్సిన అక్రెడిటేషన్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని, హెల్త్ కార్డులను మర్చిపోయిందని, జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని మన యూనియన్ ప్రతినిధి బృందం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఎన్నో సార్లు కలిసి చర్చించడంతో పాటు వినతి పత్రాలను అందించి అప్పటికి
గత 20 నెలలుగా అక్రెడిటేడేషన్స్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారణి విమర్శించారు. ఇప్పటికి పాత అక్రెడిటేషన్ కార్డులను పలు దఫాలుగా రెన్యూవల్ చేస్తున్నారే తప్ప కొత్త కార్డులు ఇవ్వడం లేదు. ఇదేమని అడిగితే, ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయమై ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిరసనగా డిసెంబర్ 3న ఉదయం 10 గంటలకు మాసాబ్ ట్యాంక్ హైదరాబాదులోని రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద మహాధర్నా చేపడుతున్నామని, ఈ కార్యక్రమాన్ని అందోల్ తాలూకా నుంచి పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు.

# కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై భగ్గుమన్న కాంగ్రెస్ శ్రేణులు





**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 28**
హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం రోజున నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రధాన కూడళ్లలో కాంగ్రెస్ కార్యకర్తలు కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేసి నిరసన తెలిపారు.
నాయకులు మాట్లాడుతూ%ొ% ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అవమానకర వ్యాఖ్యలు చేసిన కౌశిక్ రెడ్డి భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిపై ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడటం అంగీకారదాయకం కాదని వ్యాఖ్యానించారు.
ప్రోటోకాల్ గురించి నీతులు చెప్పే కౌశిక్ రెడ్డి, సీఎం ఫోటో లేకుండా కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం ప్రోటోకాల్‌కు విరుద్ధమని, ఇది ఆయనలో ఉన్న భయానికి నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. ఎమ్మెల్యే అధికార నివాసాన్ని పార్టీ ఆఫీసుగా మార్చుకోవడం కూడా అనుచిత చర్యగా పేర్కొన్నారు.
ఓట్ల కోసం సెంటిమెంట్ డైలాగులు చెప్పి గెలిచిన కౌశిక్ రెడ్డి, తరువాత నియోజకవర్గ అభివృద్ధికి ఒక్క రూపాయి నిధులు తీసుకురాకపోవడం హుజూరాబాద్ ప్రజలకు నష్టం కలిగించిందని వారు తెలిపారు. ఇకపై కాంగ్రెస్ నాయకులపై చిల్లర వ్యాఖ్యలు చేస్తే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.
ఈ నిరసన కార్యక్రమంలో హుజూరాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# 19th సిఎస్ఎ స్టేట్ లెవెల్ మెగా గేమ్స్ , స్పోర్ట్స్





**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 28**
కాంపిటీషన్స్ లో 1252 మంది విద్యార్థులు, 23 స్కూల్స్ తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాలలో నుండి విద్యార్థులు పాల్గొన్నారు. సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుండి 58 మంది విద్యార్థులు పాల్గొనీ ఇండోర్ ,ఔట్డోర్ , టీం గేమ్స్ లో పోటీపడి వ్యక్తిగతంగా బహుమతులు గెలుచుకునీ,2025 - 2026 అకాడమిక్ ఇయర్ కు ఛాంపియన్షిప్ ను గెలుచుకున్నారు. యాజమాన్యం ప్రోత్సాహం , పి ఈ టి టీచర్స్ కృషి తో విద్యార్థులు ప్రతిభను కనబరిచి ఛాంపియన్షిప్ ను సాధించారు. కరెస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ విజయ, ప్రధానోపాధ్యాయురాలు రెవరెండ్ సిస్టర్ సగయా మేరీ , వైస్ ప్రిన్సిపల్ రెవరెండ్ సిస్టర్ మమత విద్యార్థులకు ఛాంపియన్షిప్ ట్రోఫీని అందజేశారు.

# వట్టిపల్లి మండలంలో బీజేపీ స్థానిక ఎన్నికల సమావేశం





**తెలుగు వెలుగు, అందోలు ప్రతినిధి:**
అందోలు నియోజకవర్గంలో స్థానిక ఎన్నికల నేపథ్యంలో బీజేపీ ఆధ్వర్యంలో వట్పల్లి మండల పరిధిలో పోతులబోగూడ గ్రామంలో సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షులు కార్చల్ల అశోక్ అధ్యక్షతన, చంటిప్రభూగారి నేతృత్వంలో వారి ఫామ్‌హౌస్‌లో ఈ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎంపీ బి. బి. పాటిల్ మాట్లాడుతూ, “ప్రతి గ్రామం నుంచి సర్పంచి పదవికి ఒక నాయకుడు, ప్రతి వార్డు నుంచి వార్డు సభ్యుల పదవికి ఒక బీజేపీ కార్యకర్త బరిలో దిగాలి. గ్రామ స్థాయిలో పార్టీ జెండా ఎగిరేలా కష్టపడాలి” అని సూచించారు.జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, అందోల్ అసెంబ్లీ ఇంఛార్జ్ ఆడికే జగదీశ్వర్, నాయకులు గంగ జోగినాథ్, బస్వరాజ్ పాటిల్, కళ్లపల్లి శ్రీశైలం అలాగే వివిధ మండలాల అధ్యక్షులు, పోటీదారులు, పార్టీ కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరిన శాభాష్ పల్లి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు

- పలువురు మాజీ ఉప సర్పంచులు
- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ అర్బన్ మండలం శాభాష్ పల్లి బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అభిమన్యు యాదవ్ ,మాజీ ఉప సర్పంచ్ లు తిరుపతి యాదవ్,లింగ మల్లేష్, పండుగ నాంపల్లి నాయకులు చంద్రగిరి మల్లేష్,అర్జున్ యాదవ్ శివ యాదవ్, జలంధర్, దేవయ్య,నాగరాజు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా వారిని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే శ్రీనివాస్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడమే లక్ష్యంగా పనిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య, మాజీ సర్పంచ్ పండుగ ప్రదీప్, తదితరులు ఉన్నారు..

# అభివృద్ధి కనిపించేలా కూటమి కృషి

- ఆర్థిక సంస్థలు ఒకేచోటకు రావడం శుభపరిణామం
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడి

పరుగులు తీస్తున్న అభివృద్ధి ప్రజలందరికీ కనిపించేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆర్థిక లావాదేవీల కేంద్రంగా అమరావతి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో బ్యాంకుల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేయటం శుభసూచికం అన్నారు. బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలు ఒకే చోట ఉండటం అరుదు. అది అమరావతి సాధించింది. ఈ కేంద్ర కార్యాలయాలన్నీ ఒకే చోట ఉండటం ఆర్థికంగా అందరికీ ప్రయోజనం కూడా అని అన్నారు. రూ.1334 కోట్ల వ్యయంతో ఈ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటవుతున్నాయి. బ్యాంకులు వేస్తున్న ఈ పునాదులు అమరావతి ఆర్థిక భవిష్యత్ నిర్మాణానికి కీలకం. సీఎం చంద్రబాబుపై ఉన్న విశ్వాసంతో రైతులు రాజధాని కోసం భూములు ఇచ్చారని గుర్తు చేశారు. అమరావతి పునర్నిర్మాణం కోసం, పోలవరం కోసం, స్టీల్ ప్లాంట్ కోసం నిధులు ఇచ్చి సహకరించిన కేంద్రానికి ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్ ను అడుగడుగునా ఆదుకుంటున్న ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రికి పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి

### తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్



తెలుగు వెలుగు /నవంబర్ 28

మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలతో సత్కరించి ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా బేరీ రామచంద్ర యాదవ్ కార్యాలయంలో పూలమాలతో చిత్రపటానికి అలంకరించి పూలతో, మాలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది.రామచంద్ర యాదవ్

మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే గురించి విశదీకరించి మాట్లాడడం జరిగింది. మహాత్మ జ్యోతిరావు పూలే మహారాష్ట్రకే కాకుండా భారత దేశంలో కూడా బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అందరికీ విద్య నేర్చుకోవాలని విద్యతో జ్ఞానం వస్తుందని ప్రపంచ జ్ఞానం సంపాదించిన తర్వాత జీవితమే మార్పు మారిపోతుందని ప్రజలకు తెలియజేయడం జరిగింది. అగ్రవర్ణ జాతులవారు..శూద్రజాతిని విద్యకు దూరంగా ఉంచడమే కాకుండా ఎన్నో అన్యాయాలు చేయడం మహాత్మ తన స్నేహితుని పెళ్లిలో పాల్గొన్నందుకు అగ్రవర్ణాల వాళ్ళు బయటికి తోసేయ్యటం ఆ అవమానం భరించలేక నిమ్న జాతులైన పేద వర్గాలకు విద్య అత్యవసరమని భావించి ,మహిళలకు కూడా విద్య అవసరమని విద్య తోనే అన్ని విధాల న్యాయం జరుగుతుందని తన భార్య అయిన సావిత్రిబాయి పూలే కి విద్యను నేర్పించి సమాజానికి మేలు చేయాలని అదే రకంగా స్త్రీలకు కూడా విద్య అవసరం కాబట్టి పురుషులు స్త్రీలకు విద్య నేర్పడం భావ్యం కాదేమో అని భార్యకు ప్రోత్సహించి సావిత్రి పూలే ద్వారా స్త్రీలకు కూడా విద్యాబోధన చేయడం జరిగింది. హరిజనవాడల్లో ఎస్సీ లకు విద్యా బోధన చేయటానికి స్త్రీలకు సావిత్రిబాయి పూలే పురుషులకు మహాత్మా పూలే విద్య బోధన చేయడం గొప్ప విశేషమైన సందర్భం ఆ కాలంలో విద్యకు నోచుకోని జనాలను ప్రోత్సహిస్తూ విద్య నేర్పించడం జరిగింది. మహాత్మ పూలే సావిత్రిబాయి పూలే ఎన్నో అవమానాలకు గురి అయి కూడా పట్టువిడ విడవకుండా పేద వర్గాలకు విద్య బోధించడం స్త్రీలకు పాఠశాలలు పేదలకు అనేక పాఠశాల లు నెలకొల్పడం జరిగింది. మహాత్మ పూలే అడుగుజాడల్లో నేటి యువత కూడా సమాజాన్ని మార్చే క్రమంలో సేవ చేస్తూ విద్యా దానంగా ప్రోత్సహించాలని కోరడం జరుగుతుంది అంబేద్కర్ గురువు మహాత్మ పూలే అనేక సంస్కరణలను తీసుకొని రావడం సమాజ సేవ చేయడం జరిగింది. పేదలకు కూడా ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లో ఉన్న పేదల గురించి ఎన్నో పోరాటాలు చేయడమే కాకుండా అన్ని విధాల పేదలకు సాయం చేయడం జరిగింది.బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ... ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో విద్య ముఖ్య అవసరమని కేవలం ఉద్యోగం కోసమే కాకుండా వ్యాపారం ఉపాధి లాంటి అవసరాలకు కూడా విద్య మార్గం చూపెట్టగలదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు విద్య తమ పిల్లలకు నేర్పించాలని కోరడం జరిగింది .ఆర్కే సాయన్న మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే వారిని స్మరించుకుంటూ జ్ఞాపకం చేస్తూ సమాజ సంస్కర్త పేద బడుగు ప్రజల పట్ల ఉన్న ఆయన ప్రేమ త్యాగం గొప్పదని సావిత్రిబాయి పూలే చేసిన సేవలు జ్ఞప్తికి తెచ్చుకుంటూ నేటి యువత కూడా అదే మార్గంలో సమాజాన్ని తీర్చిదిద్దాలని అభివృద్ధి మార్గంలో పరిమిత చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ ఆర్గనైజ్ సెక్రెటరీ హరికృష్ణ చారి, కార్యదర్శి బత్రాజు సాయినాథ్, చంద్రశేఖర్ యాదవ్ తదితరులు నివాళులర్పించారు.

## సికింద్రాబాద్ లో త్వరలో కొత్త ఆసుపత్రి
## : భవనాల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి : ఎం ఎల్ ఏ పద్మారావు గౌడ్



దొంతి నవీన్ రిపోర్టర్ సికింద్రాబాద్

సికింద్రాబాద్ : సీతాఫలమండీ లో తాము కుట్టి వెల్లోడి ప్రభుత్వ ఆసుపత్రి కొత్త భవనాల నిర్మాణం పనులను వేగవంతం చేయాలని, త్వరలో ప్రజలకు అందుబాటులోకి నిలపాలని సికింద్రాబాద్ ఎం ఎల్ ఏ, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సితాఫలమండీ కుట్టి వెల్లోడి ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులను పద్మారావు గౌడ్ తనిఖీ చేశారు. రెండో అంతస్తు కొత్త స్లాబ్ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ హయంలో ప్రభుత్వ రంగంలో విద్య, వైద్యానికి అధిక ప్రాముఖ్యతను కల్పించామని తెలిపారు. రూ.12 కోట్ల ఖర్చుతో ఆసుపత్రిని నిర్మిస్తున్నామని తెలిపారు. త్వరగా పనులు పూర్తి చేయాలని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని పద్మారావు గౌడ్ సూచించారు. మల్టీ స్పెషాలిటి ఆసుపత్రిగా ఈ ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సామల హేమ, సమన్వయకర్త రాజ సుందర్, నేతలు పాల్గొన్నారు. — PA/PRO to MLA, Secunderabad

## శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్

### జిల్లా స్థాయి చెకు-ముకి పోటీల్లో తృతీయ బహుమతి




తెలుగు వెలుగు చేగుంట ప్రతినిధి నవంబర్ 28

తేదీ 28-11-2025 రోజున జన విజ్ఞాన వేదిక (జిల్లా సైన్స్ ఫోరం) ఆధ్వర్యంలో నర్సాపూర్లో నిర్వహించిన చెకు-ముకి పరీక్షలో జిల్లాలోని అన్ని పాఠశాలలు పాల్గొనగా ఇంగ్లీష్ మీడియంలో శ్రీ కృష్ణవేణి పాఠశాలకు తృతీయ బహుమతి లభించింది. పరీక్షలో గెలుపొందిన విద్యార్థులు అనుతి, వేంకట చైతన్య మరియు ఆరుషికి నర్సాపూర్ ఎంఈఓ గారు మరియు జిల్లాస్థాయి సైన్స్ ఫోరం అధికారుల చేతులమీదుగా బహుమతులు అందజేయడం జరిగింది.

గెలుపొందిన విద్యార్థులకు జిల్లా విద్యాధికారి విజయ మేడం గారు శుభాకాంక్షలు తెలపడం జరిగింది అలాగే శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ ద్యావ రేణుకాలింగమూర్తి, కరెస్పాండెంట్ పి.నాగరాజు మరియు ఉపాధ్యాయ బృందం రహమాన్, కృష్ణ, నషీర్, ప్రవీణ్, మహేష్, భాస్కర్, మౌనిక మరియు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తంచేస్తూ శుభాకాంక్షలు తెలపడం జరిగింది

## ఎన్నికల నిబంధనల ను అభ్యర్థులు పాటించాలి ఎంపీడీవో చిన్నారెడ్డి



తెలుగు వెలుగు చేగుంట ప్రతినిధి నవంబర్ 28

చేగుంట.. ఎన్నికల నియమావళిని పోటీ చేసే అభ్యర్థులు తప్పకుండా పాటించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి చిన్నారెడ్డి తెలిపారు. శుక్రవారం రోజు చేగుంట మండల పరిషత్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధికారులతో కలసి ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమాల్ని ప్రతి ఒక్క అభ్యర్థి తప్పకుండా పాటించాలని పోటీ చేసే అభ్యర్థులు కొత్తగా బ్యాంకు పాస్బుక్ సమర్పించాలి. అభ్యర్థి నామినేషన్ వేసే సమయంలో పోటీ చేసే అభ్యర్థితో పాటు మరో ఇద్దరు మాత్రమే నామినేషన్ వేయడానికి రావచ్చని తెలిపారు. అభ్యర్థి ఆయా గ్రామపంచాయతీ నో డ్యూస్ ధ్రువీకరణ పత్రం సమర్పించాలి. జనరల్ మినహా మిగతా కులాలలో పోటీ చేసే అభ్యర్థులు వారి కుల ధ్రువీకరణ పత్రాలు కూడా సమర్పించాలి, నామినేషన్ వేయడానికి మండల పరిషత్ మరియు తాసిల్దార్ కార్యాలయంలో ఏడుకొండలు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుంది కాబట్టి నా పేరుతోపాటు ఇద్దరిని మాత్రమే లోనికి అనుమతిస్తారు. మిగతావారు అంతా 100 మీటర్ల దూరంలోనే ఉండాలని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎంపీడీవో చిన్నారెడ్డి,తహసిల్దార్ శివప్రసాద్,ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి,ఎంపీ ఓ ప్రశాంత్, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు బీసీలు గుర్తు రాలేదా.. తలసానిని ప్రశ్నించిన బన్సీలాల్ పేట్ కాంగ్రెస్ నాయకులు

దొంతి నవీన్ రిపోర్టర్ సికింద్రాబాద్



స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో చిత్తశుద్ధి ఉందని, తమ ప్రయత్నాన్ని తలసాని శ్రీనివాస్ యాదవ్ శంకించాల్సిన అవసరం లేదని బన్సీలాల్ పేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం వారు మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్లు బీసీల పొట్ట కొట్టింది మీరు కాదా అని ప్రశ్నించారు. మీ పదేళ్ల పాలనలో గుర్తు రాని బీసీలు అధికారం కోల్పోయాక గుర్తు వచ్చారా అని ఎద్దేవా చేశారు. బీసీల గురించి మాట్లాడే అర్హత తలసాని శ్రీనివాస్ యాదవ్ కు లేదని విమర్శించారు. పదేండ్లు అధికారంలో ఉండి తలసాని బీసీలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేసి కేంద్రానికి పంపామని, దీనిపై కేంద్రం నిర్ణయం తీసుకోలేదని, పదేళ్లు అధికారంలో ఉండి ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ సహకరించలేదని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ సహకరించపోయినా బీసీలకు పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ఆ పార్టీ నాయకులకు నచ్చడం లేదన్నారు. ఈ విషయంలో కేంద్రంపై ఒత్తిడి చేయకపోగా బిఆర్ఎస్ నాయకులు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని విమర్శించారు. వాళ్ల సోషల్ మీడియా, పేపర్లు, టీవీలను అడ్డం పెట్టుకొని అబద్ధాలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పై బిఆర్ఎస్ నాయకులు ఎక్కడ ధర్నాకు దిగుతారో చెప్పాలని.. మేము కూడా అక్కడికే వచ్చి బీసీలకు ఏం చేశామో వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొయ్యేటి రాజశేఖర్ రావు సగర,

## పరిగిలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



తెలుగు వెలుగు /పరిగి:నవంబర్ 28

పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పరిగి పట్టణంలో నాయకులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పరిగి మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎం.ఆనందం.ఈ కార్యక్రమంలో బ్లాక్ వన్ అధ్యక్షులు పార్థసారథి పంతులు,పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ,లాల్ కృష్ణ ప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్,నస్కల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్, నాయకులు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు



పరిగి తెలుగు వెలుగు నవంబర్ 28

మహాత్మ జ్యోతిరావు పులే వర్ధంతి సందర్భంగా పరిగి పట్టణంలో జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, మాజీ ఎంపీపీ కరణం అరవింద్ రావు,సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ భాస్కర్, హనుమంత్ రెడ్డి పిఎసిఎస్ డైరెక్ట్ ,బీసీ సంఘాల నాయకులు నాగేశ్, మాజీ కౌన్సిలర్లు తాహెర్ అలీ, వి.రవీంద్ర,మౌలానా, ముకుంద శేఖర్ ,సీనియర్ నాయకులు ఆకారపు రాజు,బషీర్,బలాల,సేవ్య నాయక్,గౌస్,రాకేష్, వెంకటేష్, దుంపల్లి వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాతృభూమి సేవా సంఘం, దుర్గ భవాని పీఠం సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం





మెంటాడ తెలుగు వెలుగు

మాతృభూమి సేవా సంఘం, వి. టి. అగ్రహారం దుర్గ భవాని పీఠం,దుంప ప్రకాష్ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి గుడి వద్ద శుక్రవారంనిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో సుమారు 200మంది. రోగులు సేవలు వినియోగం చేసుకున్నారు. ఈ శిబిరం విజయనగరం కాస్వి హాస్పిటల్, గాయత్రి ఐ. హాస్పిటల్, బాలస్ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ బాల భార్గవి సౌజన్యంతో రోగులకు సేవలు అందిచడం జరిగింది. మాతృభూమి సేవా సంఘం కార్యదర్శి ఇప్పలవలస గోపాల్ రావు మాట్లాడుతూ నిరుపేదలకు, వృద్ధులుకు ఈ వైద్య శిబిరం ద్వారా రోగులకు ఉచితంగా వైద్యం అందుబాటులోకి తేవడం కోసం ఈ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు బడుగు బలహీన గిరిజన ప్రాంత ప్రజలకు వైద్యం అందుబాటులోకి తీసుకురావాలని మాతృభూమి సేవా సంఘం చేస్తున్న ప్రయత్నంలో మాకు సహాయ సహకారాలు చేసిన శ్రీశ్రీశ్రీ దుర్గాభవాని పీఠం భవానిలకు, వి. టి. అగ్రహారం యువతకు ధన్యవాదములు అన్నారు ఈ సందర్బంగా దుంప ప్రకాష్ గురు భవాని మాట్లాడుతూ భవాని మాలలు అంటే పూజలు పునస్కారాలు యాగాలు యజ్ఞలు అబులం పూజలు ఆకు పూజలు అగ్ని గుండాలు అనే కాకుండా ప్రజా సేవా కార్యక్రమలు ద్వారా మానవడుకి సేవా చేస్తే దేవుడుకీ సేవా చేసినంటే అనే ఉదేశ్యంతో ఈ ఉచిత వైద్య శిబిరం రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో తత్రాజ్ రాజారావు,ఎన్ వి ఎన్ బ్లడ్ బ్యాంకు తాడేపల్లి నాగేశ్వరావు, గంగిరెడ్ల చక్రి, అభిషేక్ భవానిలు తదితరులు పాల్గున్నారు

# టిడిపిలో చేరిన మీ హమీద్ అలీ ఇంజినీర్

హైదరాబాద్, నవంబర్ 29 (తెలుగు వెలుగు )

అంబర్‌పేట్ రాజకీయ వాతావరణాన్ని పూర్తిగా మార్చేస్తూ, యువ నాయకుడు మిర్ హమీద్ అలీ ఇంజనీర్ ఈ రోజు వందలాది మంది యువతతో కలిసి అధికారికంగా తెలుగుదేశం పార్టీ (టిడిపి)లో చేరారు. పార్టీలో చేరిన వెంటనే జరిగిన వేడుకలో రాష్ట్ర నాయకులు, అంబర్‌పేట్ సీనియర్ లీడర్లు, పైలట్ బ్యూరో సభ్యులు ఘన స్వాగతం పలికారు. టిడిపి కండువా కప్పిన వెంటనే హమీద్ అలీ ఇంజనీర్‌కు వేలాది మంది యువత నుండి భారీ హర్షధ్వానాలు రావడం రాజకీయ వాతావరణాన్ని మరింత జోరుగా మార్చింది. అంబర్‌పేట్ ప్రాంతం నలుమూలల నుండి యువతీయువకులు భారీగా హాజరై తమ మద్దతు వ్యక్తం చేశారు. ఈ చేరికతో అంబర్‌పేట్ మాత్రమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా కొత్త చర్చలు మొదలయ్యాయి. రాష్ట్ర రాజకీయాల్లో కొత్త తరహా నాయకత్వం అవసరమని భావిస్తున్న



యువత, హమీద్ అలీ ఇంజనీర్ టిడిపిలో చేరడం పట్ల తీవ్ర ఉత్సాహం వ్యక్తం చేస్తోంది. విద్యావంతుడు, సేవాభావం ఉన్న వ్యక్తి రాజకీయాల్లోకి రావడం ఎన్నికల పోరులో కొత్త ఉత్కంఠను తెచ్చిందని యువత అభిప్రాయపడుతోంది. పార్టీ సీనియర్ నేతలు మాట్లాడుతూ, అంబర్‌పేట్‌లో యువతకు అసలు నాయకత్వం లభించిందని, టిడిపి బలోపేతానికి ఈ చేరిక భారీ ఊపునిస్తుందని పేర్కొన్నారు. హమీద్ అలీ ఇంజనీర్ త్వరలో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఫ్రంట్‌లైన్ లీడర్‌గా అవతరించే సామర్థ్యం ఉన్న నాయకుడని వారు ప్రశంసించారు.



ఈ సందర్భంగా మిర్ హమీద్ అలీ ఇంజనీర్ మాట్లాడుతూ, అంబర్‌పేట్ ప్రజల అభివృద్ధి, నిరుద్యోగ యువతకు న్యాయం, స్థానిక సమస్యల పరిష్కారమే తన ప్రధాన ధ్యేయమని తెలిపారు. "ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే నా మొదటి లక్ష్యం" అని ఆయన స్పష్టం చేశారు. అంబర్‌పేట్ యువతలో ఆయన ప్రవేశం కొత్త శక్తికి నాంది పలికిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ చేరిక ప్రభావం స్పష్టంగా కనిపించే అవకాశముండటంతో, అంబర్‌పేట్ రాజకీయాలు పూర్తిగా మారనున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# జన్మదిన వేడుకలు జరుపుకున్న ప్రభుత్వ పెన్షనర్లు.





ప్రభుత్వాలు అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణి కారణంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఉద్యమ బాట పట్టాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని హుజూర్నగర్ మండల ప్రభుత్వ పెన్షనర్ల సంఘం గౌరవ అధ్యక్షులు అంకతి అప్పయ్య అన్నారు. శుక్రవారం నాడు హుజూర్నగర్ ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంలో పెన్షనర్ల జన్మదిన వేడుకలు జరిగాయి. సమావేశానికి సంఘం అసోసియేట్ అధ్యక్షులు ఎంఎస్ఎన్ రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంకతి అప్పయ్య మాట్లాడుతూ ఉద్యోగుల ఐదు డిఏలు పెండింగ్ లో పెట్టిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ఉద్యోగుల పట్ల ప్రభుత్వాలకు కక్ష సాధింపు ధోరణి తగదన్నారు. ఇప్పటికే పిఆర్సి ఇవ్వాల్సిన ప్రభుత్వం అసలు ఆ ఊసే ఎత్తటం లేదన్నారు. రిటైర్ అయిన ఉద్యోగులకు సకాలంలో బకాయిలు చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. కోర్కెల సాధన కోసం ఉద్యమించాల్సిన దుర్గతి పట్టిందన్నారు. పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఇచ్చిన గడువు దాటిన తర్వాత కూడా పరిష్కారానికి నోచుకోవడం లేదని వాపోయారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఒక్కసారిగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా గల మెత్తాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పెన్షనర్లు పారేపల్లి గురవయ్య, పందిరి నారాయణరెడ్డి, ఎం బాబురావు, అల్వాల చంద్రయ్య, ఎం జగన్నాథచార్యులను శాలువలు, మెమెంటోళ్లతో ఘనంగా సత్కరించారు. సమావేశంలో పెన్షనర్ల సంఘం నాయకులు ఎంబి దేవదానం, నారప్ప రాజు వెంకటేశ్వరరావు, కెవిఎన్ మూర్తి, తాటి ప్రభాకర్ రెడ్డి, ఎస్ లలిత, ఎల్ వెంకటేశ్వర్లు, జక్కుల వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, ముక్క మధు, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చైతన్య మెజార్టీ తోనే ప్రజలకు అధికారం వస్తుంది..!

**తెలంగాణ ఉద్యమకారులు పోరాటాల రామన్న**

పరిగి(తెలుగు వెలుగు )నవంబర్ 28

42 శాతం బీసీ రిజర్వేషన్ ఉచిత హామీలు బహుజనుల ఓట్లు కొల్ల గొట్టడం కోసమే ఇప్పుడైనా తెలుసుకోవాలని ప్రతి ఒక్క %దీజ% సోదరి, సోదరమణులు కన్నెర్ర చేసి మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్



బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన సిద్ధాంత పోరాటాల సామాజిక ఐక్యత బాటలో నడవాలని రాజకీయ నాయకుల కల్లబొల్లి మాటలు, ఉచిత హామీలు దొంగ బాజీ మాటలను నమ్మి ఓట్లేస్తే త్వరలో మరో శ్రీలంకలా అవుతుంది. కొట్లాడు తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం ఆగమాగం అయ్యే పరిస్థితి కనబడుతుందని తెలంగాణ ఉద్యమకారులు పోరాటాల రామన్న ఒక ప్రకటనలో ప్రతి ఓటరుకు విజ్ఞప్తి చేశారు. ఆలోచించి ఓటెయ్యండి అభివృద్ధి బాటలో గ్రామాలను ప్రయాణింప చేయండి రాజ్యాంగ బద్ధమైన ఉద్యమాలకు సిద్ధం కావాలని రామన్న ప్రతి ఒక్కరికి పిలుపు నిచ్చారు. ఐక్యమత్యంతోనే అభివృద్ధి బాటలో నడుద్దాం మహనీయుల ఆశయాలను సాధిద్దాం భావితరాలకు భవిష్యత్తునిద్దాం మంచి చెడు మన చేతుల్లోనే ఉంది

# ఘనంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



తెలుగు వెలుగు /పరిగి:నవంబర్ 28

పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పరిగి పట్టణంలో నాయకులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ పరిగి పట్టణ ఉపాధ్యక్షులు జి.రామకృష్ణారెడ్డి, పరిగి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి జగన్.

# దెందుకూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా సీ పీ ఐ పార్టీ మద్దతు తో నామినేషన్ దాఖలు చేసిన పగిడిపల్లి శ్రీనివాస రావు

**పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ భట్టి విక్రమార్క సతీమణి నందిని విక్రమార్క మల్లు**

దెందుకూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోట వెంకటకృష్ణ ఆధ్వర్యంలో నూతనం గా నిర్మించిన అయితం వెంకటేశ్వర్లు కాంగ్రెస్ భవనం నుండి మేళ తాళాలు డప్పుల వాయిద్యాలు, బతుకమ్మ, బోనాలజాతర, కోలాట నృత్య కళాకారుల భారీ బైక్ ర్యాలీ నడుమ ధూం ధాం చప్పుళ్ళ తో కాంగ్రెస్ నాయకులు, పెద్దలు మరియు కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాస రావు అధికారులు సమక్షంలో ఖమ్మంపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం లో నామినేషన్ దాఖలు చేశారు

ఈ భారీ ర్యాలీ లో పాల్గొన్న అమ్మ ఫౌండేషన్ చైర్మన్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి నందిని విక్రమార్క మల్లు మాట్లాడుతూ దెందుకూరు అంటేనే అభివృద్ధి అని ఈ సారి సర్పంచ్ నామినేషన్ కార్యక్రమాలలో మొట్ట మొదటి సారి గా దెందుకూరు వచ్చానని గ్రామానికి మరియు కాంగ్రెస్ గెలుపు కు ఇది శుభ సంకేతం అని సూచించారు





రెండు దఫాలు గా నేను మాజీ సర్పంచ్ కోట విజయశాంతి గారి బుట్ట గుర్తు పై ఓటు అభ్యర్థించటానికి ఈ గ్రామంలో బుట్ట పట్టుకుని ప్రచారం చేశానని ఆ పిదప కూడా రెండవసారి ఉంగరం గుర్తు పై ఓటు అభ్యర్ధించటానికి ఇదే ఊరు వచ్చానని కోట విజయశాంతి గెలుపు నాకు ఆనందాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు

అదే విధంగా ఇప్పుడు దెందుకూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గా పగిడిపల్లి శ్రీనివాస రావు పోటీ చేస్తున్నాడు శ్రీనివాస రావు గెలుపు కు కాంగ్రెస్ పార్టీ పెద్దల నాయకులు కార్యకర్తల ను కృషి చేయాలని దెందుకూరు గ్రామం లో ఎటువంటి బేధాభిప్రాయాలు లేకుండా ప్రతీ ఒక్కరూ పగిడిపల్లి శ్రీనివాస రావు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పీ ఏ సీ ఎస్ చైర్మన్ కోట వెంకటకృష్ణ మాట్లాడుతూ ఈ గ్రామం అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం ఊరికి కావలసిన విద్యా వైద్య వసతి సౌకర్యాలు కల్పిస్తామని పార్టీ కి గ్రామానికి అండగా ఉంటానని వ్యక్తిగతంగానూ వ్యవస్థ పరంగా మీకు అన్నివేళలా మీకు అందుబాటులో ఉంటానని అభయమిచ్చారు పగిడిపల్లి శ్రీనివాస రావు కు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు

దెందుకూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పగిడిపల్లి శ్రీనివాస రావు నామినేషన్ కు ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**

తెలుగు వెలుగు /పరిగి:నవంబర్ 28

వికారాబాద్ లోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు ఉదయం 10 గంటలకు జరగబోయే తెలంగాణ ఆవిర్భావానికి ప్రత్యేక ఉద్యమ మెట్టుగా పేర్కొన్న ఈ దీక్ష దివాస్ కార్యక్రమానికి ఆనాడు అమరణ నిరాహార దీక్షా చేపట్టిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆమరణ నిరాహార దీక్షకు చేపట్టిన రోజును పురస్కరించుకొని ఈరోజు వికారాబాద్ లో BRS పార్టీ కార్యాలయంలో దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, BRS పార్టీ నాయకులకు పిలుపును ఇచ్చరూ. కావున BRS పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ ZPTC లు , MPP లు ,BRS పార్టీ యువ నాయకులు గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ BRS లు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరారు.




# బిజెపి బలపరుస్తున్న అభ్యర్ధులను గెలిపించండి

**-బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**

త్వరలో జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ బలపరుస్తున్న అభ్యర్థులను సర్పంచ్ లుగా, వార్డు సభ్యులుగా ఎన్నుకొని గ్రామాభివృద్ధికి బాటలు వేసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడీ కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. చొప్పదండి లో బిజెపి రూరల్ అర్బన్ పార్టీ అధ్యక్షులు మొగిలి మహేష్ చిల్ల శ్రవణ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు మరియు బిజెపి ముఖ్య నాయకులతో గంగడి కృష్ణారెడ్డి చొప్పదండిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు కనీవిని ఎరుగని రీతిలో 2014నుంచి మోడీ సర్కార్ ఇబ్బడి ముబ్బడిగా నిధులు ఇస్తుందని అంతేకాక ప్రతి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం, స్మశాన వాటికలు, రైతు వేదికలు, క్రీడా ప్రాంగణాలు, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు, కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరయ్యాయని, వీధిలైట్ల నుంచి సిసి రోడ్ల వరకు పశువుల టీకాలు నుంచి కోవిడ్ టీకాల వరకు మోడీ ప్రభుత్వమే ఇస్తున్నదని

కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్




కుమార్ ప్రతి గ్రామానికి ఉపాధి హామీ నిధులనుంచి సీసీ రోడ్లు డ్రైనేజీలను మంజూరు ఇప్పించారని, పదవ తరగతి విద్యార్థులకు సైకిల్ పరీక్ష ఫీజులు ఇప్పటికే చెల్లించారని, చొప్పదండి నియోజకవర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పరికరాలు సిఎస్ఆర్ నిధులనుంచి అందించారని గుర్తు చేశారు. స్థానిక సర్పంచ్ గా బిజెపి నాయకులు ఉంటే పార్లమెంట్ సభ్యులతో అనుసంధానంగా ఉండి గ్రామ ప్రజలకు మరిన్ని నిధులతో సేవలు అందించగలరని కావున ప్రజలు భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతు ఇచ్చి సర్పంచులు వార్డు సభ్యులుగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, కరీంనగర్ ఒకటో డివిజన్ కార్పొరేటర్ మండల ఇన్చార్జి కొలగాని శ్రీనివాస్ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, చొప్పదండి మండల ఇంచార్జ్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ మాజీ మండల అధ్యక్షులు మొగిలి సారయ్య, భూమిరెడ్డి, కిట్టు గౌడ్, నాయకులు జగన్మోహన్ రెడ్డి,రాపెల్లి శ్రీనివాస్, మంచి కట్ల మల్లేష్, కాయిత సాయి రాజేందర్, జొంగోని తిరుపతి గౌడ్ జక్కుల అంజయ్య, శంకర్ దయ్యాల శేఖర్ చీకట్ల శ్రీకాంత్

# నేటి విద్యార్థుల శాస్త్రీయ దృక్పదమే రేపటి భవిష్యత్తు కు పునాది కాగలదు... జిల్లా విద్యాశాఖ అధికారి, దక్షిణామూర్తి


మహబూబాబాద్ జిల్లా లో
స్థానిక ఆర్ సి కన్వెన్షన్ సెంటర్ లో మహబూబాబాద్ జిల్లా స్థాయి చెకిముకి సైన్స్ సంబురాలు జరిగాయి. జిల్లా అధ్యక్షులు సాహితి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి దక్షిణామూర్తి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నేటి పరిస్థితుల్లో అందరూ బిజీబిజీగా గడుపుతున్నారని, నేర్చుకున్న అంశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవడానికి దృక్పథమే ముఖ్యమని, జనవిజ్ఞాన వేదిక వంటి వేదికలు ప్రయత్నించడం శుభపరిణామమని విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని వృద్ధి చెందాలని కోరారు. అనంతరం జిల్లా స్థాయి చెకిముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్ కు సంబంధించిన ప్రశ్న పత్రాలను విడుదల చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ నెహ్రూ, డాక్టర్ అనిల్ గుప్త, డాక్టర్ వెంకట్రాములు మాట్లాడారు. జన విజ్ఞాన వేదిక జిల్లా స్థాయి కార్యక్రమాలను ప్రజలలోకి విస్తృత స్థాయిలో తీసుకొస్తున్నామని, సమయాన్ని, డబ్బును విద్యార్థుల కోసం విశేషంగా ఖర్చు చేస్తూ, జనవిజ్ఞాన నాయకులు శ్రమిస్తున్నారని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని వృద్ధి చెందాలని కోరారు. ప్రధాన వక్తగా, హాజరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మరిపెడ ప్రిన్సిపాల్ టి జీవన్ కుమార్ తల్లిదండ్రులతో, గైడ్ టీచర్స్ తో ఇంటరాక్టివ్ కార్యక్రమం నిర్వహించారు. జీవితం అంటే చావు పుట్టుకల మధ్య ప్రయాణమని, ఆ అనుభవమే జీవితమని, ఎలా తీసుకోవాలనేది వ్యక్తి నిర్ణయించుకోవాలని, తెలియని స్థితి నుంచి తెలుసుకొనే స్థితిలోకి తీసుకరావడమే శాస్త్రీయ దృక్పథమని, ఆ ఆలోచన నుంచి వచ్చిన అంశమే శాస్త్రమని, అది సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగించుకొనే ప్రయత్నం జనవిజ్ఞాన వేదిక చేస్తుందని, చెకిముఖి సైన్స్ సంబురాలు అందులో ఒక అంశమని, సైన్స్ ను సూడో సైన్స్ గా ప్రచారంలోకి తెచ్చే ప్రయత్నం జరుగుతోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "సైన్స్ అండ్ టెక్నాలజీ" మీద ఏకశిలా ఏంజిల్స్, మహబూబాబాద్ విద్యార్థులు వేసిన స్కిట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, తెలంగాణ రాష్ట్ర జన విజ్ఞాన వేదిక సాంస్కృతిక శాఖ కన్వీనర్ లింగంపల్లి దయానంద్, రాష్ట్ర బాధ్యులు తడకమల్ల బ్రహ్మం, ఉమాదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి శ్రీనివాస్, కోశాధికారి ఇమ్మడి సునీత, చెకిముఖి కన్వీనర్ సురేష్, సీనియర్ నాయకులు మైస నాగయ్య, వెంకట్రామ నర్సయ్య, ప్రసాద్ రావు, సాధ్వమని, ఉప్పల శ్రీనివాసులు, సాంబయ్య, యాకయ్య,యాకన్న , సుందర్, సలీం, సుభాన్, నవీన్, రాం మోహన్, రామచంద్రయ్య, రవి, నరేందర్ రెడ్డి, బండారి నరేందర్, ముగ్గురు సునితలు, గాయత్రి జక్కి నాగేశ్వరరావు, భూక్యా నగేష్, రాజేశ్వరరావు, మోహన కృష్ణ, ఓం ప్రకాష్ గైడ్ టీచర్స్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే శరణ్యం

**టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి. రమేష్**

మహబూబాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) మహబూబాబాద్ లో జరుగుచున్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల శిక్షణా తరగతులలో పాల్గొన్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు బలాస్టి. రమేష్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు బ్రతిమిలాడితేనో, లాబీయింగ్ చేస్తేనో పరిష్కరించబడవని ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని దానికి నిదర్శనం గతంలో ఉద్యోగ,ఉపాధ్యాయ ఉద్యమకారులు చేసిన త్యాగాల వల్లనే సమస్యలు పరిష్కరించ బడినవని కనుక నేటితరం ఉద్యమాలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.
గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల, ఉపాధ్యాయుల ప్రధాన సమస్యలైన పండిట్ పీఇటిల అప్గ్రేడేషన్, సి ఆర్ టి లకు మినిమం టైమ్స్ స్కేల్, ఉద్యోగ ఉపాధ్యాయుల నియామకం,విద్యార్థుల కు సరైన పోషకాహారం అందించడం అనే ప్రధాన సమస్యల పరిష్కారం కోసం మూడంచెల పోరాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మొదటి దశ కార్యక్రమం ఈ నెల 12 మరియు 13 తేదీలలో రాష్ట్రంలోని అన్ని ట్రైబల్ వెల్ఫేర్ సంక్షేమ పాఠశాలల వద్ద మధ్యాహ్న భోజన సమయంలో నిరసన కార్యక్రమాలు జరిపినదని ఎన్నికల కోడ్ దృష్ట్యా ఈనెల26 న ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా కార్యాలయం వద్ద డిసెంబర్ 12న రాష్ట్ర కమిషనరేట్ వద్ద జరుప తలపెట్టిన కార్యక్రమాలను వాయిదా వేసింది అని తిరిగి అట్టి కార్యక్రమాల వివరాలు తెలిపిన సందర్భంలో మీరంతా అట్టి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మండల అధ్యక్షులు ఘనపురం. బిక్షపతి మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్. బాలాజీ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్స్ గుర్తింపు ప్రక్రియ పూర్తి ప్రజల నుండి అభ్యంతరాలు కోరుట

మహబూబాబాద్, జిల్లా
భారత ప్రభుత్వం జారీ చేసిన మాన్యువల్ స్కావెంజర్స్ యొక్క మార్గదర్శకాలు తేది: 01-02-2024 అనుసరించి మాన్యువల్ స్కావెంజర్స్ రిహాబిలిటేషన్ చట్టం - 2013 ప్రకారం జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ మహబూబాబాద్ జిల్లా స్థాయి మాన్యువల్ స్కావెంజర్స్ సర్వే కమిటీలను మరియు డివిజన్ స్థాయి సర్వే కమిటీలను ఏర్పాటు చేయనైనది, అట్టి సర్వే కమిటీల ద్వారా మహబూబాబాద్ జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్స్ పరిశీలన చేపట్టడం జరిగింది అందులో భాగంగా ప్రతి (గామ పంచాయతీ మరియు మున్సిపాలిటీల యొక్క నోటీస్ బోర్డుపై మరియు అన్ని కార్యాలయ నోటీసు బోర్డులపై మాన్యువల్ స్కావెంజర్ గుర్తింపు సంబంధించిన ప్రకటన ఉంచనైనది మరియు మాన్యువల్ స్కావెంజర్స్ గుర్తించినచో



తేదీ.04.11.2025 లోపు సంబంధిత కార్యాలయమునకు తెలియజేయాల్సిందిగా తెలియజేయునైనది, కానీ మ్యానువల్ స్కావెంజర్స్ ఉన్నట్లు నమోదు కాలేదు మరియు మహబూబాబాద్ జిల్లాలోని అన్ని (గామ పంచాయతీ ల పరిధిలోని, మరియు (5) మునిసిపాలిటిలలో మాన్యువల్ స్కావెంజర్స్ ఎవరు లేరని సంబందిత సర్వే టీం ల నివేదిక ద్వారా తెలియవచ్చింది. ఇట్టి విషయములో ఇంకనూ తెలియజేయునది, ఏమనగా మాన్యువల్ స్కావెంజర్స్ ఏ (గామములో మరియు మునిసిపాలిటీలలోనైనా ఉన్నట్లు ఎవరైన గుర్తించిన యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 7 రోజులలోపు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం, రూమ్ నెంబర్-17 (2వ అంతస్తు) ఐ డి ఓ సి మహబూబాబాద్ నందు తెలుపగలరు. గడువు ముగిసిన తేదీలోపు ఎలాంటి అభ్యంతరాలు నమోదు కానిచో మహబూబాబాద్ జిల్లాను మాన్యువల్ స్కావెంజర్స్ (ఫ్రీ (మాన్యువల్ స్కావెంజర్స్ ఫ్రీ) గా ప్రకటించబడునని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె. శ్రీనివాస రావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

# గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు. రాయికల్ పట్టణానికి చెందిన గల్ఫ్ కార్మికుడు సుతారి ధర్మయ్య నవంబర్ నెలలో సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (శత) రియాద్ వారి ఆధ్వర్యంలో ఒక లక్ష రూపాయల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేతుల మీదుగా జగిత్యాలలో ధర్మయ్య భార్య విమల వారి కుటుంబ సభ్యులకు అందజేశారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ తెలుగు గల్ఫ్ కార్మికులకు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన ధర్మయ్య పార్టివ దేహాన్ని స్వస్థలం తెప్పించడంలో కంపెనీలో వారికి రావాల్సిన ఫైనాన్సియల్ బెనిఫిట్స్ వారికి అందించడంలో,ఇండియన్ ఎంబసీ వారితో మాట్లాడడం సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ రియాద్ వారి కృషి అభినందనీయమని అన్నారు.మానవ సేవే మాధవ సేవ గా భావించి సేవ చేయాలని అన్నారు.
తెలంగాణ గల్ఫ్ కార్మికులు గల్ఫ్ దేశాల్లో చనిపోతే వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల ఎక్స్గ్రేషియా ఇస్తుందని,గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకులాల్లో అడ్మిషన్లు ఇస్తుందని, మరియు సంక్షేమ పథకాల అమలు కోసం ఎన్నారై అడ్వైజరీ కమిటీని కూడా ఏర్పాటు చేసిందని గల్ఫ్ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పించడం జరిగిందని అన్నారు.
ఈ కార్యక్రమంలో సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ రియాద్ అధ్యక్షులు మచ్చ శ్రీనివాస్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ క్యాదసు నవీన్,క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.



# రాచమల్ల శృతి రాష్ట్రస్థాయి జూనియర్ వాలీబాల్ పోటీలకు ఎంపిక

**మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల విద్యార్థిని**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రములోని మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని రాచమల్ల శృతి రాష్ట్రస్థాయి జూనియర్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఎన్.అనిత ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల హనుమకొండ జేఎన్ఎస్ లో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఛాంపియన్ షిప్ లో భాగంగా నిర్వహించిన పోటీల్లో రాచమల్ల శృతి ఉత్తమ ప్రదర్శన కనబరిచి ఈనెల 29 నుంచి డిసెంబర్ 2 వరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యేలా తీర్చిదిద్దిన పీడీ బి.శ్రీలత, వ్యాయామ ఉపాధ్యాయుడు వీరారెడ్డి ఎంపికైన విద్యార్థిని రాచమల్ల శృతిని ఉపాధ్యాయ బృందం, నర్సింహులపేట మండలం జయపురం గ్రామస్తులు అభినందించారు.




# మాజీ నక్సలైట్ దలకమండర్ బల్లెపు నరసయ్య ఆలియాస్ సిద్ధన్న హత్య

రాజన్న సిరిసిల్ల జిల్లా గండి లచ్చపేట్ గ్రామం, తంగళ్ళపల్లి మండలానికి చెందిన బల్లెపు నరసయ్య అలియాస్ సిద్దయ్య అలియాస్ బాపురెడ్డి ని హత్య చేసిన ఘటనపై కేసు నమోదు చేయబడింది. మృతుడు గతంలో పీపుల్స్ వార్ దళంలో పనిచేసినారు.మృతుడిని తన యూట్యూబ్ ఛానల్ ఇంటర్వ్యూ కోసం రావాలని జగిత్యాల నివాసి జక్కుల సంతోష్ పిలవడంతో, ఆయన ఇంటి నుండి బయలుదేరినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. తర్వాత అగ్రహారం సమీపంలోని గుట్టల వద్ద రాళ్లతో కొట్టి హత్య చేసినట్లు గుర్తించారు.ఈ హత్య ఘటనపై మృతుడి కుటుంబ సభ్యులు వ్యక్తం చేసిన అనుమానాల నేపథ్యంలో జక్కుల సంతోష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు..




# జిల్లెల్ల చెక్ పోస్ట్ వద్ద ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.



గ్రామపంచాయతి ఎన్నికల సందర్భంగా తంగల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెళ్ల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ఈరోజు(శుక్రవారం) ఆకస్మిక తనిఖీ చేసి వాహన తనిఖీలు చేసి నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు,ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించందంతో పాటు,వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు.ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు

## ఇల్లూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా కోట.మరియమ్మ

మధిర మండలం ఇల్లూరు గ్రామంలో స్థానిక ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా లికోట.అంజయ్య గారి భార్య కోట.మరియమ్మ గారిని గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగినది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు గౌరవ శ్రీ మల్లుభట్టి విక్రమార్కగారి మరియు ఇల్లూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ పెద్దల ఆశీస్సులతో రేపు ఉదయం నామినేషన్ దాఖలు చెయ్యనున్నారు..



# ఆరోగ్య రక్షణ పట్ల ప్రతి ఒక్కరు ప్రత్యేక దృష్టి సారించాలి

-టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎం. వంశీ, ఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్






**యైటింక్లయిన్ కాలనీ తెలుగు వెలుగు**
ఆరోగ్య రక్షణ పట్ల ప్రతి జర్నలిస్టు ప్రత్యేక దృష్టి సారించాలని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎం. వంశీ, ఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్ పేర్కొన్నారు.
కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ సహకారంతో శుక్రవారం ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. . ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రతి ఒక్క జర్నలిస్టు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆధునిక సమాజంలో అనేక రకాల వ్యాధులు మానవ జీవితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని అన్నారు. ప్రధానంగా గుండె సంబంధిత వ్యాధులతో అకాల మరణం పొందుతున్న వారి సంఖ్య అధికమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక ఒత్తిళ్ల మధ్య వృత్తిని కొనసాగించే జర్నలిస్టులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆరోగ్యాలను నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. క్లబ్ విజ్ఞప్తి మేరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన మెడికవర్ హాస్పిటల్ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.
అనంతరం శిబిరానికి హాజరైన సుమారు 150 మంది జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. వివిధ విభాగాలకు చెందిన వైద్యులు టెస్ట్ రిపోర్టులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పందిళ్ళ శ్యాంసుందర్ అధ్యక్షతన జరిగిన శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి గడ్డం శ్యాం కుమార్, సీనియర్ జర్నలిస్టులు అల్లంకి లచ్చయ్య, కోల లక్ష్మణ్, దయానంద్ గాంధీ, కాల్వ చంద్రశేఖర్ రెడ్డి, పాలకుర్తి విజయ్ కుమార్, మ్యాజిక్ రాజా, కేఎస్ వాసు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు బైరం సతీష్, మామిడి సత్యనారాయణ, రాజ్ కుమార్, జియో శ్రీనివాస్, సురభి శ్రీధర్, శంకర్, ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్, అధిక సంఖ్యలో జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రదర్శనను ప్రారంభించిన అదనపు కలెక్టర్లు.



**జగిత్యాల తెలుగు వెలుగు నవంబర్ 28**
53వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శిని 2025-2026 మరియు ఇన్స్పైర్ మనాక్ అవార్డ్స్ 2024 -25 జగిత్యాల పురాతన హైస్కూల్ నందు అట్టా హాసంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి జిల్లా అదనపు కలెక్టర్లు (రెవెన్యూ )శ్రీనివాస్ లతా గారు ( స్థానిక సంస్థలు) శ్రీ రాజా గౌడ్ గారు తో సహితంగా జిల్లా విద్యాధికారి శ్రీ కే రాము గారు ముఖ్య అతిథులుగా ప్రారంభించడం జరిగింది. అనంతరం విశిష్ట అతిథిగా రాష్ట్ర ఎస్సీఈఆర్టీ (SCERT) డైరెక్టర్ జి .రమేష్ గారు హాజరైనారు. అనంతరం విద్యార్థుల నూతన ఆవిష్కరణల తో ఉన్న తరగతి గదులను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ జిల్లా సైన్స్ అధికారి శ్రీ మచ్చ రాజశేఖర్ గారు మాట్లాడుతూ 53వ బాల వైజ్ఞానిక ప్రదర్శిని 2025 - 26 కు సంబంధించి జిల్లా స్థాయిలో 350 ప్రదర్శనలు మరియు 13వ ఇన్స్పైర్ మనాక్ అవార్డుకి సంబంధించి 118 ప్రదర్శనలు వచ్చినవి. బాల శాస్త్రవేత్తల ఆలోచనలకు ఒక రూపం రూపొందించి విద్యార్థులంతా ప్రదర్శనలు తీసుకొని రావటం జరిగింది. వికసిత భారత్ ప్రధాన అంశముగా సుమారుగా 400 వినూత్న ఆలోచనలు విద్యార్థులచే రూపొందించడం జరిగిందని తెలిపినారు. అదనపు జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థలు శ్రీ రాజా గౌడ్ గారు మాట్లాడుతూ అబ్దుల్ కలాం గారు మనదేశంలో శాస్త్రవేత్తగా ఆవిష్కరణలు చేయనట్లయితే డిఫెన్స్ లో మనం ఇతర దేశం మీద ఆధారపడ వలసి వచ్చేది అని అదే స్థాయిలో మీరు ఆలోచించి వినూత్న ప్రదర్శనలకు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు .ఇప్పుడున్న టెక్నాలజీ ద్వారా విద్యార్థులు తప్పుదోవ పట్టి ప్రమాదం బారిన పడకుండా సద్వినియోగం చేసుకోవాలని మరియు విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ జ్ఞానాన్ని సంపాదించాలని సూచించారు. అలాగే మంచి మానవ సంబంధాలు కూడా పెంపొందించుకోవాలని హితబోధ చేసినారు. జిల్లా విద్యాధికారి శ్రీ రాము గారు మాట్లాడుతూ సమాజంలో మీకు గుర్తింపు ఉన్నప్పుడే మీ తల్లిదండ్రులకు గౌరవం దక్కుతుంది అని ఉపాధ్యాయులు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను బయటకు తీసి ఇటువంటి వేదికల ద్వారా అవి ప్రదర్శించేలా చేయాలని అవేంతగానో మానవాళికి ఉపయోగపడతాయని, అమెరికాలోమన భారతీయులు గొప్ప గొప్ప స్థానాల్లో ఉన్నారని, అలాంటి ప్రతిభ ఉన్న వారిని ఉపాధ్యాయులు ముందుకు తీసుకెళ్తే మనం కూడా చరిత్రలో నిలిచిపోతామని ఉపాధ్యాయులకు తెలిపినారు. జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి బిఎస్ లతా గారు మాట్లాడుతూ ఆదిమ మానవుని కాలము నుండి నేటితరం వరకు ఎన్నో కొత్త కొత్త ఆవిష్కరణలు కనుగొనబడ్డాయి, వాళ్ళ ద్వారామనం కొత్త కొత్త పరికరాలు వాడడానికి కారణం శాస్త్రవేత్తల ఆవిష్కరణలే అని అవి మానవాళికి నిరంతరం ఎంతో ఉపయోగమని పరిశోధనల ద్వారానే కాలానుగుణంగా ప్రతి బాల శాస్త్రవేత్తలు తయారు చేయాలని తెలిపారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని మీరు కొత్త కొత్త ఆవిష్కరణలు చేసి మన దేశాన్ని కూడా మంచి పేరు సమాజానికి కూడా మంచి గుర్తింపు తెచ్చుకోవాలని అన్ని రంగాల్లో మన దేశం ముందు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని విద్యార్థులు గైడ్ టీచర్లు కొత్త ఆలోచనలకు సంబంధించిన ప్రయోగాలను తీసుకొని రావటం జరిగింది. ఇటి కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, మండల విద్యాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక న్యాయ పితామహుడు మహాత్మా జ్యోతీరావు పూలే

- హనుమకొండ బార్ అధ్యక్షులు పులి సత్యనారాయణ




**తెలుగు వెలుగు ఉమ్మడి వరంగల్ బ్యూరో:**
భారతదేశానికి అసలైన మహాత్ముడు జ్యోతీరావు పూలే అని హన్మకొండ బార్ అసోషోయేషన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ అన్నారు. మహాత్మా పూలే 135 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన అధ్యక్షతన హనుమకొండ బార్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులంతా మహాత్మా జ్యోతీరావు పూలే స్పూర్తితో సంఘ పరివర్తన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. తొలి ఆధునిక సాంఘిక విప్లవకారుడు పూలే మహిళలకు, శూద్రులకు, అస్పృశ్యుల హక్కుల కోసం, మానవ హక్కుల కోసం పోరాడిన నాయకుడని ఆయన కొనియాడారు. అసమానతలకు వ్యతిరేకంగా శత్రువుతో బరిగీసి పోరాడిన వీరుడు పూలే అని సీనియర్ న్యాయవాది గుడిమల్ల రవి అన్నారు.
బహుజన సమాజాన్ని విముక్తి చేయడానికి ఉద్యమించిన తొలి విప్లవకారుడు పూలే అని, తొలి కార్మిక సంఘాన్ని స్థాపించిన కార్మిక ఉద్యమ పితామహుడనీ, తొలి రైతు ఉద్యమ నేత, తొలి వ్యవసాయ కూలీ ఉద్యమ నేత, తొలిసారి అణగారిన వర్గాల చరిత్ర రాసిన చరిత్రకారుడనీ న్యాయవాది డాక్టర్ జిలుకర శ్రీనివాస్ అన్నారు. పూలే తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువు చెప్పి తొలి మహిళా టీచరుగా చరిత్ర సృష్టించాడని సీనియర్ అడ్వకేట్ గంధం శివ కీర్తించాడు. ఆ మహనీయుని స్ఫూర్తితో బహుజనులు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చాడు. చిన్ననాడు అనుభవించిన కుల వివక్ష పూలేను ఆలోచించేలా చేసిందనీ, కుల అసమానతలను సమర్ధించే కల్పితకథలను, ఆచారాలను ఆయన తిరస్కరించేలా చేసిందని న్యాయవాది సాయిని నరేందర్ అన్నాడు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు బైరపాక జయాకర్, సీనియర్ న్యాయవాదులు జయాకర్, చిల్లా రాజేంద్ర ప్రసాద్, కృష్ణస్వామి, గుడిమల్ల రవికుమార్, కొత్త రవికుమార్, దయాన్ శ్రీనివాస్, నల్ల మహాత్మా, అంబేద్కర్, వెంకటేష్, సునీల్ కుమార్, కమలాకర్, నిఖిల్, న్యాయవాదులు చిరంజీవి, సురేందర్, జి ఆర్ శ్రీనివాస్, సాయిని నరేందర్, గంధం శివ, వేముల రమేష్, జన్ను ప్రభాకర్, ఎగ్గడి సుందర్ రామ్, దండు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కలిసి కట్టుగ ముందుకు సాగుదాం....

- పార్టీ బలోపేతానికి పాటుపడుదాం
- రాష్ట్ర మంత్రి లక్ష్మణ్
- పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి



**కోరుట్ల, తెలుగు వెలుగు**
మనమంతా కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి పాటుపడుదామని రాష్ట్ర ఎస్సి, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని కోరుట్ల పట్టణంలోని సినారె కళాభవన్ లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్బంగా మంత్రి లక్ష్మణ్ మట్లాడుతూ త్వరలో నిర్వహించనున్న గ్రామపంచాయితీ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి పునాది వంటివని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు ప్రతిఒక్కరు కృషిచేయాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నో కష్టాలను ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. రాష్ట్రంలో చేపడుతున్న సూపరిపాలన దృష్ట్యా వచ్చే 2029అసెంబ్లీ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ బిసిల పార్టీ అని, బిసిలను అందరిస్తూ, వారికి ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. కానీ గత ప్రభుత్వం ఏనాడూ బిసిలకు గౌరవం ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ కోసం నిరంతరం పనిచేస్తున్న పార్టీ కార్యకర్తల మనోభావాలను కాపాడాల్సిన బాధ్యత తమపై ఉందని, అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం సమన్యాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి అధ్యక్షుడు గాజెంగి నందయ్య, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, కొంతం రాజం, ఏఎంసి చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, నాయకులు పూదరి నర్సాగౌడ్, ఎంబేరి నాగభూషణం, ఏ. ఆర్. అక్బర్, గడ్డం వెంకటేష్ గౌడ్, ఏలేటి మహిపాల్ రెడ్డి, శీలం వేణు, అన్నం అనీల్, ఆకుల లింగారెడ్డి, ఎంబేరి సత్యనారాయణ, ఎడ్ల రమేష్, గడ్డం కిరణ్, మచ్చ కవిత, సాగ్రబి, శంకర్, నగునూరి గంగాధర్ గౌడ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల విద్యకు బాటలు వేసిన విద్యావేత్త పూలే




- డాక్టర్ సంగని మల్లేశ్వర్, పాస్ రాష్ట్ర అధ్యక్షులు

**తెలుగు వెలుగు ఉమ్మడి వరంగల్ బ్యూరో :**
బహుజనులకు విద్య అందించి వారి జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు జ్యోతిబా పూలే అని పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగం మల్లేశ్వర్ గుర్తు చేసుకున్నారు. ఈరోజు కాకతీయ విశ్వవిద్యాలయం, దూరవిద్య కేంద్రంలోని పూలే ప్రాంగణంలో మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మల్లేశ్వర్ మాట్లాడుతూ అణచివేతకు గురైన బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు అన్నారు. బడుగుల సాధికారత కల్పించడంలో ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పాస్ అధ్యక్షులు తాడూరి శాస్త్రి, పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, పాస్ నాయకులు డాక్టర్ కే బిక్షాలు, శ్రీరామ్ వీరయ్య, డాక్టర్ ఎన్ వీణ, కందుల తరుణ్, తుర్పాటి వేంకటేష్, మాలోత్ సురేందర్, పి.వైష్ణవి, యశస్విని, డాక్టర్ ఎస్ జ్యోత్న తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ దిక్సూచి,సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే-మోతె రాజిరెడ్డి టి,ఎన్,ఎస్,ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు



**సిరిసిల్ల తెలుగు వెలుగు**
సామాజిక న్యాయం,మహిళా విద్య, సమాన హక్కుల కోసం కృషి చేసిన మహెూన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే గారి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడిని స్మరించుకుంటూ సిరిసిల్ల పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి వారికి ఘన నివాళులు అర్పించిన టి,ఎన్,ఎస్,ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు & టిడిపి వేములవాడ నియోజకవర్గ అడాహాక్ కమిటీ సభ్యులు మోతె రాజిరెడ్డి.ఈ సందర్భంగా మోతె రాజిరెడ్డి మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీనజన భాందవుడు,సమసమాజ స్థాపనలో భావితరాలకు నిత్యస్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే గారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మిద్దె ప్రకాష్ పాల్గొన్నారు...

# మండల పరిషత్ కార్యాలయంలో ఆల్‌పార్టీ సమావేశం



**బెజ్జంకి, తెలుగు వెలుగు**
రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, జరుపుకునే ఉద్దేశ్యంతో మండల పరిషత్ కార్యాలయంలో ఆల్‌పార్టీ మీటింగ్ నిర్వహించినట్లు ఎంపీడీవో కడవెర్గు ప్రవీణ్ వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియ ఎటువంటి అంతరాయాలూ లేకుండా సజావుగా సాగేందుకు అన్ని రాజకీయ పార్టీలు పరస్పర సహకారం అందించాలని సమావేశంలో ఆయన కోరారు.
ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అమలు చేయాల్సిన నిబంధనలు, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఎన్నికల సమయంలో శాంతి భద్రతల నిర్వహణలో అధికారులు, పార్టీ ప్రతినిధుల మధ్య సమన్వయం అవసరమని ఎంపీడీవో స్పష్టం చేశారు.
సమావేశానికి తహశీల్దార్ శ్రీకాంత్, మండల పంచాయతీ అధికారి మంజుల, బీ ఆర్ ఎస్ నుండి మండల పార్టీ అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కొలిపాక రాజు సిపిఎం కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్, సిపిఐ కార్యదర్శి బోనగిరి రూపేష్, అలాగే వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు.

# విజిలెన్స్ అధికారుల తనిఖీలు



**కోరుట్ల, తెలుగు వెలుగు**
పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు శుక్రవారం తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు కార్యాలయంలోని ఆయా విభాగలకు చెందిన పలు రికార్డులను అధికారులు పరిశీంచారు. కాగా వార్షిక తనిఖీల్లో భాగంగా రికార్డులు పరిశీలస్తున్నట్లు విజిలెన్స్ తెలిపారు.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456